ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 04-04- 2025 సంపుటి: 16 , సంచిక: 04, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో

# తీర్పు రిజర్వ్





న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ గురువారం ముగిసింది. అధికార కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పార్టీ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ జాప్యం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో తీర్పు రిజర్వ్ చేసింది. అభిషేక్ మను సింఘ్వి అసెంబ్లీ సెక్రటరీ తరపున వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేదని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని చెప్పిన అభిషేక్ మను సింఘ్వి ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కంచ గచ్చిబౌలిలో

# ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలి

- ఇది చాలా తీవ్రమైన అంశం : సుప్రీంకోర్టు 2లో



## హెచ్‌సీయూలో

# సంబురాలు

సుప్రీంకోర్టు తీర్పుపై విద్యార్థుల హర్షం..

## ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం 2లో



కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం తీర్పుపై కేటీఆర్



## చార్మినార్ నుంచి ఊడిపడ్డ పెచ్చులు

### పరుగులు తీసిన పర్యాటకులు

హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి):
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. వర్షం కురుస్తున్న సమయం లోనే చార్మినార్ నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. భాగ్యలక్ష్మి ఆలయం వైపు ఉన్న మినార్ నుంచి పెచ్చులు ఒక్కసారిగా కిందపడ్డా యి. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన పర్యాటకులు అక్కడ్నుంచి పరుగులు పెట్టారు. గతంలో రిపేర్ చేసిన మినార్ నుంచి పెచ్చులు ఊడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## హైదరాబాద్‌లో

# దంచికొట్టిన వాన

### పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్






హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి):
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం వాన దంచికొ ట్టింది. సుమారు అర గంటకు పైగా కుండపోత వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి వరద పోటెత్తింది. నగరంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. దీంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో ఖైరతాబాద్ పంజాగుట్ట మధ్య వాహ నాల రాకపోకలు నిలిచిపోయాయి. ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తాజ్ కృష్ణా వైపు వాహనాలను మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్‌లో మెర్క్యూరి హోటల్ వద్ద కారుపై ఓ చెట్టు కూలింది. ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

తెలంగాణలో రెండురోజులు వడగళ్ల వానలు..
ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

తెలంగాణలో రాగల రెండురోజుల్లో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.

తరువాయి 2వ పేజీలో...



# పెద్దల సభలో కూడా వాడీవేడి చర్చ

- ముస్లింలు బాగుపడతారు
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
-వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్
-ఇప్పటికే బిల్లును ఆమోదించిన లోక్‌సభ
-రాజీనామా చేసిన జేడీ(యూ) నేతలు
-యూటర్న్ తీసుకున్న నవీన్ పట్నాయక్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: వక్ఫ్ సవరణ బిల్లు 2025 వల్ల పేద ముస్లింలు బాగుపడతారని కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నా రు. ఈ బిల్లు గురించి గురువారం రాజ్యసభలో కూలంకుషంగా చర్చ జరిగింది. బుధవారం గంటల కొద్దీ చర్చించిన తర్వాత ఈ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. గురువారం కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. పలువురు మాట్లాడారు. జేపీసీలో కేవలం బీజేపీ ఎంపీల అభిప్రాయాలే పరిగణలోకి తీసుకున్నారని, ప్రతిపక్ష ఎంపీలు ఏం చెప్పినా విస్మరించారని కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్ ఆరోపించారు. కాంగ్రెస్ తన హయాంలో ముస్లిం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చిందని నడ్డా ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

## మోదీ కూడా ముస్లింలకు

# రిజర్వేషన్లు ఇస్తానన్నారు

- మోదీ వీడియో.. ప్రెస్ మీట్‌లో వినిపించిన మంత్రి పొన్నం
- ఢిల్లీలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. రద్దు చేయగలరా?
- ఈడబ్ల్యూఎస్ లకు 10 శాతం రిజర్వేషన్లు మోదీ ఇవ్వలేదా?



హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి):
బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వే షన్లు పెంచుతూ తెలంగాణ శాసనస భలో చట్టం చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ , బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఢిల్లీలో సోని యా గాంధీని కలిసి ధన్యవా దాలు తెలిపారు.

అనంతరం ఢిల్లీలో నిర్వహించిన మీడి యా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ... గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ కూడా ముస్లిం లకు రిజర్వేషన్లు ఇస్తా మన్నారని ఆయన గుర్తు చేశారు. మోదీ వీడియోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రెస్ మీట్లో వినిపించా రు. ఢిల్లీలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి.. రద్దు చేయగల రా?, టీడీపీతో పొత్తుకన్న బీజేపీ.. ఏపీలో 4 శాతం రిజర్వేషన్లు తీసేస్తుందా? ముస్లింలో దూదేకుల వారికి రిజర్వే షన్లు ఇప్పుడు కొత్తగా వచ్చాయా? అని ప్రశ్నించారు. ముం దు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వస్తే.. తర్వత వాటి పంపకం ఉ ఒటుందన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ కూడా అసెంబ్లీలో మద్దతు ఇచ్చిందని మంత్రి పొన్నం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ లకు 10 శాతం రిజర్వేషన్లు మోదీ ఇవ్వ లేదా? ఓసీల జనాభాయే 10-12 శాతం ఉంది.. వారికి 10 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారు? అని ప్రశ్నిం చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాజకీయం వద్దని గతం లోనే విజ్ఞప్తి చేశానని మంత్రి స్పష్టం చేశారు.

# బీసీల జీవితాల్లో వెలుగులు నింపాలి

- ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ
- కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
-పార్టీ ప్రతినిధి బృందానికి అగ్రనేత రాహుల్‌గాంధీ పిలుపు



హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి):
'తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే నిలుస్తున్నారు. మన ప్రభుత్వం చేసే మేలును ప్రజలు ఎప్పటికీ మరువరు. అందుకే ప్రజా సంక్షేమమే మన పరమావధి కావాలి. 42శాతం రిజర్వేషన్లు సాధించి బీసీల జీవితాల్లో వెలుగులు నింపాలి' అని ఏఐసీసీ అ గ్ర నాయకురాలు సోనియాగాంధీ పిలుపునిచ్చారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కడియం కావ్య, బలరాంనాయక్, అనిల్‌కుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు గురువారం ఢిల్లీలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో భేటీ అయ్యారు. 42 బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమం గురించి ఆమెకు వివరించారు. సందర్భంగా సోనియాగాంధీ వారికి కొన్ని అంశాలపై సూచనలు, సలహాలిచ్చారు. బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చే వరకు తాము పార్లమెంట్‌లో కొట్లాడుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను స మర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

42 బీసీ రిజర్వేషన్లు అమలయ్యేలా చూడండి

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని కాంగ్రెస్ ప్రతినిధుల బృంద సభ్యులు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు పొ న్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, రాజ్‌కుమార్, ఎంపీ మల్లు రవి గురువారం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ మంత్రి వీరేంద్రకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి పంపించిని రిజర్వేషన్ల బిల్లును కేంద్రంతో ఆమోదింపజేసేందుకు చొరవ చూపాలని కోరారు.

# ఒక మెట్టు దిగడానికి మేము సిద్ధంగా ఉన్నాం

- వచ్చే కేబినెట్ లో మైనార్టీకి అవకాశం
- కులగణన చేయడానికి ఛాంపియన్ రాహుల్ గాంధీ

2లో



2 ప్రజాకలం ◆ నిజామాబాద్ ◆ శుక్రవారం, ఏప్రిల్ 4, 2025 జనరల్ www.prajakalam.com

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో

# సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్

మొదటి పేజీ తరువాయి...

రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనది, ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి స్పష్టం చేశారు. రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిప్ గవాయ్ సూచించారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ ఏంటని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీం కోర్టు కు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ మండిపడ్డారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి న్యాయవాది సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది గుర్తుచేశారు. సీఎం వ్యాఖ్యల ప్రస్తావనపై ముకుల్ రోహత్గీ అభ్యతరం చెప్పారు. సీఎం కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో ఇలాంటి ఘటనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని న్యాయవాదిని జడ్జి అడిగారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి ధర్మాసనానికి సూచించారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని సుప్రీం కోర్టు ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ వెల్లడించారు. మేము సంయమనం పాటిస్తున్నాం.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ ఆదేశించారు. స్పీకర్ కు ఫిర్యాదు చేసి కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావలని చూశారని సింఘ్వి వెల్లడించారు. సింగిల్ జడ్డి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని జడ్జి మెట్టికాయాలేశారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని ఆయన వివరించారు. మణిపూర్ వ్యవహారం, రాణా కేసు అంశాలను సింఘ్వి కోర్టుకు వివరించారు.

ఈ కేసులో కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం వాదనలు వినిపిస్తున్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీం కోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిందని సుందరం తెలిపారు. స్పీకర్ కు ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు కు అన్ని అధికారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. తగిన సమయంలో స్పీకర్ తప్పక నిర్ణయం తీసుకోవాలని సుందరం డిమాండ్ చేశారు. సుభాష్ దేశాయ్ కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇదే చెప్పిందన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ చేపట్టాక స్పీకర్ నోటీసులిచ్చారని సుందరం తెలిపారు. స్పీకర్ మూడు వారాలు సమయం ఇచ్చారన్నారు. ఆ మూడు వారాల గడువు పూర్తి అయిందని సూచించారు. నోటీసులిచ్చిన విషయం ప్రతిపక్ష నేతకు కూడా ఇవ్వలేదని సుందరం పేర్కొన్నారు. తాము సీఎం వ్యాఖ్యల విషయంలోకి వెళ్లట్లేదని ధర్మాసనం తెలిపింది.

## ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం

### - కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం తీర్పుపై కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి):

కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.



ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

### పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్

మొదటి పేజీ తరువాయి...

గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్లు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాది భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలకు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, జనగాం, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల గురువారం మధ్యాహ్నం నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నిన్నా మొన్నటి వరకు ఎండలు దంచికొట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా వర్షం కురవడంతో వాతావరణం చల్లగా మారింది.






## కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలి

### - ఇది చాలా తీవ్రమైన అంశం : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది.

# హెచ్‌సీయూలో సంబురాలు..

## సుప్రీంకోర్టు తీర్పుపై విద్యార్థుల హర్షం..

హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి):

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. భూముల్లో ప్రభుత్వ చర్యలన్నీ తక్షణం ఆపేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. వార్తా కథనాలను జస్టిస్ గవాయ్ ముందు అమికస్ క్యూరీ మెన్షన్ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది కోర్టు. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ఫొటోలు చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. వందల యంత్రాలు మోహరించాల్సిన అవసరమేంటని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇది చాలా తీవ్రమైన అంశం అని కోర్టు పేర్కొంది. 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టివేత చిన్న విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.




చెట్ల కొట్టివేతకు అనుమతి తీసుకున్నారా..? అని కోర్టు ప్రశ్నించింది.

తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఒక్క చెట్టు కూడా నరికివేయొద్దని కోర్టు ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని సీఎస్‌ను కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టొద్దని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీ అధికారులూ జవాబు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# పెద్దల సభలో కూడా వాడీవేడి చర్చ

మొదటి పేజీ తరువాయి...

ముస్లింలను వేధించేందుకే బీజేపీ పార్టీ ఈ బిల్లు తీసుకొచ్చిందని ఖర్గే అనగా.. అమిత్ షా మధ్యలో కలుగజేసుకున్నారు. రాజ్యసభలో చర్చ సందర్భంగా 37 మంది సభ్యులు మాట్లాడేందుకు అవకాశం కల్పించారు.

**పేద ముస్లింలు బాగుపడతారు**

బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడారు. 'మనం కనుక వక్ఫ్ ఆస్తులను సక్రమంగా అభివృద్ధి చేస్తే కోట్ల మంది పేద ముస్లింలు బాగుపడతారు. కొత్త బిల్లుకు "ఉమీద్" అనే పేరును నిర్ణయించాం. సచార్ కమిటీ సిఫారసులు కూడా ఈ బిల్లులో పొందుపరిచాం. ఈ బిల్లుపై విపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. జాతీయ ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా అస్సలుకే ప్రకటించబడవు. ఇప్పటి వరకు కేరళకు చెందిన 600 క్రిస్టియన్ కుటుంబాల భూములను తనవని వక్ఫ్ బోర్డు ప్రకటించుకుంది.' అని అన్నారు. ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కాంగ్రెస్, ఇతర పార్టీల రాజ్యసభ సభ్యులను రిజిజు అభ్యర్థించారు.

**ఇది విభజన రాజకీయం: ఖర్గే**

రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించారు. 'ఈ బిల్లు విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తుంది. మైనార్టీల ను హింసిస్తుంది. 1995 చట్టానికి దీనికీ పెద్దగా తేడా లేదు. ప్రజల హక్కులను హరించేందుకు కొన్ని కొత్త క్లాజులు తెచ్చారు.' అని విమర్శించా రు. ముస్లింలను వేధించేందుకే ఈ బిల్లు తెచ్చారని ఖర్గే అనగా.. కేంద్ర మంత్రి అమిత్ షా జోక్యం చేసున్నారు. మణిపూర్ అంశం మీ నిద్ర కంటే చాలా ముఖ్యం అని సభ్యులనుద్దేశించి అన్నారు.

**ఈ బిల్లు రాజ్యాంగంపై దాడే: సోనియా**

కాంగ్రెస్ అగ్రనాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు ఎంపీ సోనియా గాంధీ వక్ఫ్ సవరణ బిల్లుపై అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. 'వక్ఫ్ బిల్లు రాజ్యాంగంపై దాడి చేయడమే. లోక్‌సభలో ప్రతిపక్షం నోరు నొక్కేసి ఈ బిల్లును ఆమోదింపజేసుకున్నారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే జమిలి ఎన్నికలు. బీజేపీ సభ్యులు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేశారు. కాంగ్రెస్ ఎంపీలు మరింత దూకుడుగా వ్యవహరించాలి'. అని ఆమె పేర్కొన్నారు.

**యూటర్న్ తీసుకున్న నవీన్‌పట్నాయక్**

ఒడిశా మాజీ ముఖ్యమంత్రి బిజూ జనతాదళ్ (బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ యూ టర్న్ తీసుకున్నారు. బీజేడీకి రాజ్యసభలో ఏడుగురు ఎంపీలు ఉండగా.. ఓటింగ్ విషయంలో వారి ఇష్టం అని నవీన్ ప్రకటించారు.

**లోక్‌సభలో ఓటింగ్**

వక్ఫ్ బిల్లు ఆమోదం కోసం బుధవారం లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించారు. దాదాపు 14 గంటల పాటు ఈ బిల్లుపై చర్చ జరిగింది. అధికార పక్షం, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలాయి. ఇక ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది ఎంపీలు ఓట్లేశారు. 56 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది.

**బీజేపీ ఎంపీల అభిప్రాయాలే పరిగణలోకి: నసీర్ హుస్సేన్**

కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్ మాట్లాడారు. 'జేపీసీకి వచ్చిన వారిలో 98 శాతం మంది ఈ బిల్లును వ్యతిరేకించారు. సం బంధం లేని వారిని జేపీసీ సమావేశాలకు పిలిచారు. జేపీసీలో సరైన విధంగా చర్చ జరగలేదు.

కేవలం బీజేపీ ఎంపీల సూచనలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. మీరు ఒక వర్గాన్ని రెండో శ్రేణిగా చేయాలని నిర్ణయించుకున్నారు' అని ఫైర్ అయ్యారు.

**ఇద్దరు జేడీయూ నేతల రాజీనామా**

వక్ఫ్ బిల్లుకు మద్దతివ్వడాన్ని నిరసిస్తూ జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి చెందిన సీనియర్ లీడర్లు మహ్మద్ ఖాసిం అన్సారీ, మహ్మద్ నవాజ్ మాలిక్‌లు పార్టీకి రాజీనా మా చేశారు. 'ఈ రోజు జేడీయూ దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింల నమ్మకాన్ని వమ్ము చేసింది.' అని వారు ఆరోపించారు. రాజీనా మా లేఖలను బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు పంపారు.

## కేంద్ర మంత్రులను కలిసిన ప్రజాప్రతినిధులు

### జాతీయ రహదారిగా అభివృద్ధి చేయండి..

కుమ్రం భీం ఆసిఫాబాద్ : కేంద్ర మంత్రులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్, నిర్మల్, సిర్పూర్, అదిలాబాద్, ముధోల్ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, పాయల్ శంకర్, పవర్ రామారావు పటేల్ వారి వారి నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలను మంత్రులు నితిన్ గడ్కారీ, రామ్మోహన్ నాయుడు లకు వివరించారు. బాసర-మాహుర్ జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు ఇవ్వాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కేంద్రమంత్రి నితిన్ గడ్కారీను విన్నవించారు.

ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో బాసర నుండి మాహుర్ కు జాతీయ రహదారికీ అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు పంపాలని కోరిన విషయం విధితమే. అందులో భాగంగా జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ముధోల్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో సిఐఆర్ఎఫ్ నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా బాసర వంతెన ఆత్మహత్యలకు నిలయంగా మారిన తరుణంలో నిధులు కేటాయించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరారు. అదిలాబాదులో నూతనంగా ఎయిర్ పోర్ట్ మంజూరు చేయడంతో రామ్మోహన్ నాయుడును శాలువాతో సత్కరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి నితిన్ గడ్కారీకి వినతిపత్రం అందజేశారు.



## ఒక మెట్టు దిగడానికి మేము సిద్ధంగా ఉన్నాం

### - వచ్చే కేబినెట్ లో మైనార్టీకి అవకాశం

### - కులగణన చేయడానికి ఛాంపియన్ రాహుల్ గాంధే



న్యూఢిల్లీ: తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసింది మా ప్రభుత్వమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఢిల్లీలో మంత్రులు, పీసీసీ చీఫ్ గురువారంనాడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... బీజేపీ.. మతం పేరుతో ఓట్లు అడుగుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కులగణన చేశామన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో ఒక మెట్టు దిగడానికి వేము సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అనేది ఏఐసీసీ పరిధిలోని అంశమన్న ఆయన గుజరాత్ లో బీసీ జాబితాలోని ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని తెలిపారు. తమిళనాడు తరహాలోనే తెలంగాణకు మినహాయింపు ఇవ్వాలని అడుగుతున్నామని చెప్పారు. వచ్చే కేబినెట్ లో మైనార్టీకి అవకాశముంటుందని ఆయన స్పష్టం చేశారు. కులగణన చేయడానికి ఛాంపియన్ రాహుల్ గాంధే అన్నారు. కంచ గచ్చిబౌలి భూములు.. ప్రభుత్వ భూములే.. హెచ్‌సీయూ భూములని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పరిసర భూములను కాజేసిన ఘనత కేసీఆర్ కుటుంబానిదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా, మూసీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేలు కలిశారు. బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభలో చట్టం చేయడంపై ఢిల్లీలో సోనియా గాంధీని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గంలో రైల్వే శాఖలో ముడిపడి ఉన్న సమస్యలను పరిష్కరించండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి,ఏప్రిల్ 03(ప్రజా కలం ప్రతినిధి)

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజన్ ల మేనేజర్ లు రైల్వే శాఖ డివిజన్ రైల్వే మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్, లోకేష్ విష్ణోయి లను గురువారం కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాధాకృష్ణ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్ కు రాధాకృష్ణ నగర్ నగర్ స్టేషన్ గా నామకరణం చేయాలని, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ముంపును నివారించేందుకు కొత్త బస్తి నాలా వద్ద రైల్వే టన్నెల్ విస్తరించాలని,బొల్లారం బజార్ మరియు ఆల్వాల్ రైల్వే స్టేషన్ మధ్యలోని జనప్రియ అప్పార్ట్మెంట్ వద్ద ఆర్.యు.బి.ని విస్తరించాలని అధికారులను కోరమని పేర్కొన్నారు. అల్వాల్ డివిజన్ పరిధిలోనిని మహాబోధి స్కూల్ వద్ద స్టార్మ్ వాటర్ డ్రైన్ ను ఆర్.సి.సి బాక్స్ డ్రైన్ గా మారిస్తే ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలుగుతుందని,వెంటనే పనులు చేయించాలని విజ్ఞప్తి చేశామన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ZTC జెడ్ టిసి హనుమాన్ నగర్ లో డ్రైనేజ్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని, మౌలాలి ఇండస్ట్రియల్ లో ఏరియాలో సివరేజి లైన్ ఏర్పాటు చేయాలని మరియు శ్రీనగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మేకల సునీత రాము యాదవ్,విజయశాంతి, శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,అమీనుద్దిన్, నాయకులు ఢిల్లీ పరమేష్, బైరు అనిల్,ఉష శ్రీ,సంతోష్ నాయుడు,శరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు.




## సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజల జీవితాలలో సంతోషాలు

### ఆహార భద్రత కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరికి ఉచిత బియ్యం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 03.

దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఉగాది పండగ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులదరికి సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి, లింగారెడ్డిపల్లి, ముంగిస్ పల్లి, కొత్తపల్లి, రాంసాగర్ గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తామని హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం పంపించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ రేషన్ కార్డు షాపులలో మరిన్ని నిత్యవసర సరుకులు కాంగ్రెసు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద కుటుంబాలకు పోషకాహార భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలోని దొడ్డు బియ్యం పంపిణీలో చాలా అవకతవలు జరిగాయని, కావున దళారుల పాలుకాకుండా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, గొల్లపల్లి మహేష్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, గ్రామ అధ్యక్షులు బాకీ మల్లేశం, సాయిబాబు, డీలర్ నర్సింలు, కిరణ్, బాలన్ రావు, హంస, శ్రీనివాస్, కొమురయ్య, జానకిరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసిన నూనె కుమార్

గజ్వేల్ నియోజకవర్గం:03 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ ను బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ పోచబోయిన శ్రీహరి యాదవ్ మరియు మామిండ్ల ఐలయ్య యాదవ్ లతో కలిసి మాట్లాడుతూ నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికై మొట్టమొదటిసారిగా సిద్దిపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా చింతల రవీందర్ యాదవ్ కి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. యాదవ జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడే, సేవా దృక్పథం గల చింతల రవీందర్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికల కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, ఎన్నికలకు ముందు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల పట్ల యాదవ జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు దృఢ సంకల్పంతో కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే జిల్లాలు, మండలాలు, గ్రామాల వారిగా పటిష్టమైన కమిటీలను వేసి తెలంగాణ రాష్ట్రంలో యాదవ సంఘాన్ని బల పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిల్ల ఐలయ్య యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు రాము యాదవ్, జిల్లా నాయకులు మీసం నర్సింలు యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో కన్నుల పండుగగా ప్రీ స్కూల్ మేళ...

**-ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం.**

**-అంగన్వాడీలో పోషక విలువలు కలిగిన భోజనం, కురుకురేలు అందించడం.**



హుజరాబాద్ ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి)

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో గురువారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.రమాదేవి మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ,ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని,అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఏ డబ్ల్ టి సువర్ణ, సుజాత,కార్యదర్శి రంజిత్, ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను కాపాడండి సార్

### మంత్రి పొంగులేటికి వినతి చేసిన జీళ్లచెరువు రైతులు - సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి

### రైతులకు అన్యాయం చేయొద్దంటూ ఆర్డీవో, తహసీల్దార్‌కు ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







పాలేరు ఏప్రిల్ 03 ( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని గురువారం జీళ్ళ చెరువు గ్రామంలోని గత డెబ్బై సంవత్సరాలుగా తమ తాతల తండ్రుల కాలం నుంచి సాగుచేసుకుని జీవనం వెల్ల దీసుకుంటున్న జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద దళిత, బీసీ రైతులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి చేశారు. తమ భూములలో రెవెన్యూ అధికారులు అకస్మాత్తుగా సర్వే చేయడం తట్టుకోలేని రైతులు గురువారం మంత్రి కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాకు రావడంతో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో సుమారు 40మంది రైతులు మంత్రిని కలిసి గోడు వెళ్ళబోసుకున్నారు. జీళ్లచెరువులోని సర్వే నంబర్ 430లో సుమారు 40మంది రైతులు భూమి సాగు చేసుకుంటుంటే, గురువారం అకస్మాత్తుగా రెవెన్యూ అధికారులు భూమి సర్వే చేయడంతో ఏంటని వారు మంత్రికి వివరించారు. ఈ భూమిని గడిచిన 70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్నామని, దరణి వల్ల కొంతమందికి పాస్ పుస్తకాలు వచ్చాయి, కొంతమందికి రాలేదని మంత్రికి వివరించారు. మహిళా రైతులు మంత్రి ఎదుట కన్నీరు మున్నీరైయ్యారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ కరుణశ్రీని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలానికి వందపడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైందని, దానిని నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం అప్పగించాలని సర్వే చేస్తున్నామని వారు చెప్పడంతో రైతులంతా విస్మయానికి గురైయ్యారు. దీంతో పెండ్ర అంజయ్య మాట్లాడుతూ ఈ సర్వే నంబర్లో కుటుంబానికి ఒక ఎకరం, అర్థ ఎకరం భూమి జీవనాధారంగా మలుచుకుని వారంతా జీవితం ఎల్లదీస్తుంటే ప్రభుత్వ అధికారులు సర్వే చేసస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఆ భూముల విషయంలో సర్వే ఆపకపోతే ఆత్మహత్యే చరణ్యమని రైతులు మంత్రికి వివరించారు. ఇదే గనుక జరిగితే మరణమే శరణ్యమని మంత్రి పొంగులేటికి సమస్య విన్నవించారు. వినతి పరిశీలించిన మంత్రి వెంటనే ఆర్డీవో, తహసీల్దార్ కరుణ శ్రీని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసి రైతులకు అన్యాయం జరగవద్దని సూచించారు. రైతులంతా దళితులని వారికి గతంలో ప్రభుత్వాలు అందజేసిన భూమి ఇప్పుడు తీసుకుంటే ఎలా అని మంత్రి అధికారులను హెచ్చరించారు సమస్య లేకుండా పరిష్కరించాలని, అవసరం అయితే వేరే అవకాశం ఉంటే చూడాలని వారిని ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, బాలబోయిన శ్రీను, రైతులు మడిపల్లి ప్రసాద్, చింతలపాటి రామకృష్ణ, గోపి హరినాథ్, గోపి మల్లేష్, బాలబోయిన , గుమ్మడెల్లి వెంకన్న, నాగలక్ష్మి, దళిత రైతులు సుమారు 50మంది పాల్గొన్నారు.

**SOUTH CENTRAL RAILWAY**

Follow us on @SCRailwayindia
Details of the Tender Notices of S.C.Railway can be seen on our website: www.scr.indianrailways.gov.in

**No. NW/148/WIII/Tender notice/2025-26 Date: 01.04.2025**

PUB/0336

The details of the tender which is already uploaded at **www.ireps.gov.in**

**Sl.No.** 1 **Tender No.:** T-202526-3-001 **Authority:** Co-ord **Description of the work:** Nanded Division - TBSR(H-Beam) - 830 Nos. IRPSM ID 11.04.31.24.3.53.008 PB No 157 of FY 2024-25. **Tender Value:** ₹29998903.10 **Earnest Money:** ₹300000.00 **Cost of tender form:** ₹0 **Completion Period:** Twelve Months **Similar nature of work (for costing above 50 lakhs):** Any work consisting of steel fabrication and erection of : FOB or Steel / Composite girder Bridges or ROB with steel composite girder or Industrial Shed or PF shelter (steel) or Microwave / HT tower or replacement of steel member/ repairs on steel girder Bridges or Steel Sleepers over girder Bridges.

**Sl.No.** 2 **Tender No.:** T-202526-3-002 **Authority:** Co-ord **Description of the work:** Bridge Improvement Works in the ADEN/AWB and ADEN/J Jurisdiction. **Tender Value:** ₹24999783.59 **Earnest Money:** ₹275000.00 **Cost of tender form:** ₹0 **Completion Period:** Twelve Months **Similar nature of work (for costing above 50 lakhs):** Any Civil Engineering Works Excluding Track Work/Zonal Work.

The above tender will closed **on 25.04.2025 at 15.00 Hrs.**

**A0421** **Sr.DEN/Co-ord/Nanded**

For further tender conditions / details and for downloading the tender documents, please visit website at www.ireps.gov.in http://www.scr.indianrailways.gov.in

## 400 ఎకరాల భూమిని వేలం వేసే ప్రక్రియను నిరుపేయాలని కోరుతూ నిరసన

**- మీర్ పెట్ బీజేవైఎం. బిజెపి నాయకులు -సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దహనం,**

**-మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్**





బాలాపూర్, ఏప్రిల్ 03, (ప్రజా కలం)

పర్యావరణానికి హాని కలిగిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యయుతంగా నిరసన వ్యక్తం చేసిన మీర్ పెట్ బీజేవైఎం. బిజెపి నాయకులు ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న బిజెపి నేతల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ నియంత వైఖరిని ఖండిస్తూ మీర్ పెట్ కార్పొరేషన్ బీజేవైఎం బిజెపి ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దహనం చేస్తుండగా మీర్పేట్ పోలీసు వారు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిలిచి పోరాడతామని గతము లో ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ భూములను అమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నయని ఇవన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మదు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మన్యం రవీందర్ రెడ్డి, మీర్పేట్ బీజేవైఎం అధ్యక్షులు ప్రదీప్, రాజశేఖర్,విక్కి సాగర్. గోలి శ్రీనివాస్ రెడ్డి, సాధు,వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్, మనీష్ ముదిరాజ్,శశి ముదిరాజ్. నిఖిల్ సింగ్, శ్రీనివాస్, భరత్ సింహ,నవీన్ గౌడ్. వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కడుపు నింపడానిక్కై సన్నబియ్యం పథకం

**- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్.**

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు**




హుజురాబాద్ ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి)

జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు. పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు. మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీజేపీ ఎంపీ లు ప్రభుత్వం పైన, సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు మాటలు మానుకుని దమ్ముంటే బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఓరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్,కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్, బోలవేనా సారయ్య, పర్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణి చేసిన ఏఎంసి చెర్మెన్



రుద్రంగి, ఏప్రిల్ 03, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీని గురువారం ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పులురు లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్నబియ్యం అందజేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలుచేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడ లేని విదంగా ప్రజాపంపిణిలో గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చెర్మెన్ కొమిరె శంకర్, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, తర్రె మనోహర్, ఇప్ప మహేష్, సుర యాదయ్య, పల్లి గంగాదర్, స్వర్గం పరందాములు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో పేదలకు కడుపునిండా భోజనం

### - రామాజీపేట మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్



రాయికల్ ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి )

అధిక వాటాతో కేంద్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో అందిస్తున్న సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు మూడు పూటలా కడుపునిండా భోజనం లభిస్తుందని రాయికల్ మండలం రామాజీపేట మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ అన్నారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో గురువారం రెండు రేషన్ షాపులకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యం పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ పథకంలో కేంద్రం వాటా గురించి చెప్పడం జరిగింది. రేషన్ బియ్యం గూర్చి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం గురించి వివరించారు. దొడ్డ బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, పార్టీ సీనియర్ కార్యకర్తలు కోల శంకర్, జక్కుల మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని నరేందర్,ఆర్మూరి నరేందర్ వట్టిమల్ల శ్రీనివాస్ ఎనుగంటి నాగరాజు మల్లారెడ్డి రవికిరణ్ గంగారెడ్డి బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పెంపు పేదలకు ఊరట

### -పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్



పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)


ఎల్ఆర్ఎస్ గడువు పెంపు పేదలకు ఊరటనిచ్చిందని పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ అన్నారు. ఎల్ఆర్ఎస్ సర్వర్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,గడువు పెంచాలని తమ సంఘం చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు. గడువు పెంచినందుకు ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్ల పాత్ర కీలకమని,కొందరు వ్యక్తులు ఏజెంట్ల వ్యవస్థపై తప్పుడు కథనాలు రాసి వారిని అవమానపరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రియల్ ఎస్టేట్ కొనుగోలు దారులు, అమ్మకందారులకు మధ్య వారధిగా ఉంటూ,వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తున్న ఏజెంట్లపై బురద జల్లడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి రుజువైందని ఆయన అన్నారు.

## దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడు

### - ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలి

### - ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రజాకలం):దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని, ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా కోరారు. మెట్ పల్లి కురుమ సంఘం



ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉమ్మడి మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా – రాజేందర్, కురుమ సంఘం అధ్యక్షులు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని, ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. దొడ్డు కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని, అంతేకాకుండా జయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కురుమ సంఘ తరపున చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘా గౌరవ అధ్యక్షులు కోట రమేశ్ ,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న, కోట శివయ్య కోట కుమార్, ఎర్రోళ్ల హనుమాన్లు, గడ్డం చిన్న మల్లేశ్, ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు .

## పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్...నేడు రేవంత్ రెడ్డి

### - ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు

### - దశలవారీగా ఇచ్చిన హామీలన్నీ తీర్చుతాం - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కిలో 2 రూపాయలకే బియ్యం పంపిణీ చేసి పేదల ఆకలి తీర్చారని,ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం అందిస్తూ మరో చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కొనియాడారు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్,మండలంలోని గర్రెపల్లి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.ఈ పథకం ద్వారా ప్రభుత్వానికి 3 వేల కోట్ల రూపాయల అదనపు భారం పడినప్పటికీ,పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో అందిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారందరికీ త్వరలోనే రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం,కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.సన్న వడ్ల పంటలను ప్రోత్సహించడానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని చెప్పారు.పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా సన్న వడ్లు పండిస్తున్నారని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను దశలవారీగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు,రూ. 500 కే గ్యాస్,సన్న



బియ్యం పంపిణీ, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.గర్రెపల్లి గ్రామంలో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు.

శాస్త్రి నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపా రు.స్థానిక ప్రజల కోరిక మేరకు వారి కాలనీకి వెళ్లేందుకు ఉన్న రహదారి సమస్యను పరిష్కరించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్,మాజీ సర్పంచ్ సాయిరి పద్మ,సింగిల్ విండో మాజీ చైర్మన్ జానీ, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం,మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు,తహసీల్దార్,ఎంపీడీవో, అధికారులు,కాంగ్రెస్ నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెసులో కాక రగులుస్తున్న ఇంటికూల్చివేత

### - సొంత పార్టీ నేతలపై ఘాటు విమర్శలు - సారయ్య గౌడును పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

### - బాధితులను పరామర్శించిన మాజీ చైర్మన్ రాజయ్య - టీపీసీసీ ప్రచార కార్యదర్శి భూషణవేన రమేష్ గౌడ్



పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాకేంద్రంలో సంచలనం సృష్టించిన పేద విశ్వబ్రాహ్మణుడి ఇంటి కూల్చివేత కాంగ్రెస్ పార్టీలో కాక రగులుస్తోంది.ఇంటిని కూల్చివేయడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాల్వశ్రీరాంపూర్ మాజీ జడ్పిటీసీ గోపగాని సారయ్య గౌడ్ హస్తం ఉందని సొంత పార్టీ నేతలు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు గురువారం బాధితుడు దేవరకొండ సత్యనారాయణ కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ మునిసిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య,టిపిసిసి ప్రచార కార్యదర్శి భూషణవేన రమేష్ గౌడ్ పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేత సారయ్య గౌడ్ పై నిప్పులు చెరిగారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పక్కనే ఉంటూ ఆయనకు చెడ్డపేరు తీసుకురావడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని రాజయ్య తేల్చి చెప్పారు.మాజీ ప్రజాప్రతినిధిగా బాధితుల పక్షాన న్యాయం చేయాల్సింది పోయి,పోలీసులను అడ్డం పెట్టుకొని ఇంటిని ఎలా కూలుస్తారని ప్రశ్నించారు.కోర్టు ఆదేశాల్లో ఎక్కడా పోలీసులు ప్రొటెక్షన్ చేయాలని లేదని,అలాంటప్పుడు పోలీసులకు ఎందుకంతంత అత్యుత్సాహమని నిలదీశారు.ఇందులో న్యాయవాదుల ప్రమేయం ఉందని అనుమానాలు వ్యక్తపరిచారు.పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించిన కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటీసీ గోపగాని సారయ్య గౌడును పార్టీ నుండి సస్పెండ్ చేసేలా రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నేత భూషణవేని రమేష్ గౌడ్ తెలిపారు. బాధితుల పక్షాణ చివరివరకు నిలుస్తామని, కులం పేరుతో రాజకీయాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.వారివెంట కాంగ్రెస్ నాయకులు దోమల శ్రీనివాస్, అక్కపాక నరేష్,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విజయగిరి శ్రీనివాస్,కట్ట సదానందం,బసవపాత్రుని వెంకటనర్సయ్య, శ్రీరామోజు రాజు,విజయగిరి వెంకటేష్,కట్ట మనోహర్, బెజ్జంకి శ్రీనివాస్,కటుకోజ్వల రమేష్,ముత్తోజు రాజు,బస్వపాత్రుని శంకర్,జక్కోజు రమేష్,తదితరులు ఉన్నారు.

## రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

భీమారం మార్చి 3 (ప్రజాకలం ప్రతినిధి)

అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి కంచంలోని అన్న సన్నబియ్యం తో. తినాలని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉగాది పండుగ రోజు ప్రారంభమైన చౌకధర దుకాణాల్లో రేషన్ షాపులో పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే జగిత్యాల జిల్లా. భీమరం, మండలంలోని వెంకట్రావుపేట, మన్నెగుడెం గ్రామాలలో సన్నబియ్యం పంపిణీని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నా మని తెలిపారు.ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియో గం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి అజయ్, గంట గంగరాజం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్,ఫ్యాక్స్ చైర్మన్ కానుగంటి



శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి,మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్,మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్,లచ్చనాయక్, దువ్వస గంగాధర్,తేలు నరేష్, సీనియర్ నాయకులు చెన్నమనేని నర్సింగరావు,మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, పిట్టల మొండన్న,అడ్లగట్ట ప్రేమ్,చెత్పల్లి నాగరాజ్, ఉత్కం అజయ్,బక్కురి నరేష్,ఎర్ర రవి,ముదిగొండ మహేష్, పుట్ట రాజేందర్, మహిపాల్,ప్రవీణ్,తేలు సురేష్,తిప్పిరెడ్డి రాజారెడ్డి, రాం రెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్, లింగారెడ్డి,బొమ్మ నరేష్ తదిరులు పాల్గొన్నారు..

## సన్నబియ్యం ప్రారంభించిన మాజీ సర్పంచ్ లచ్చనాయక్



భీమారం ఏప్రిల్ 3 (ప్రజాకలం ప్రతినిధి) భీమారం మండలం పసునూరు గ్రామంలో వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ఆదేశానుసారంగా సన్న బియ్యం పంపిణీ చేశారు పసునూరు తాజా మాజీ సర్పంచ్ లచ్చనాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమం ప్రజలకు చేరుకోవాలని ఇంత మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు ఎప్పటికి రుణపడి ఉండాలని కోరుకుంటున్నాము దీనివల్ల సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలైన సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా ఆనందకరమైన దిగా ప్రజలు భావిస్తున్నారూ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతాని లింగమూర్తి మండల మహిళా అధ్యక్షురాలు పోతాని విజయ వివో దాసరి సప్ప డాక్టర్ తిరుపతి దాసరి లక్ష్మణ్ దాసరి బాబు దాసరి రాజ్యం సింగారపు కొండయ్య ముద్ద నారాయణ దాసరి నరసయ్య పడిగెల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4న బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బుదవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీని విస్తరించేందుకు కోసం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఈనెల 4న గోదావరిఖనిలోని సరస్వతి శిశుమందిరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇట్టి సమావేశానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,కార్యక్రమాల రాష్ట్ర కమిటీ సభ్యులు ఎరబెల్లి రఘునాథరావు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు.ముఖ్యకార్యకర్తల సమావేశానికి నాయకులు తరలిరావాలని సజీవరెడ్డి పిలుపునిచ్చారు.

## జడ్పీహెచ్ఎస్ లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు





మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రజాకలం) :

సమాజంలో పలువురికి ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ అట్లాంటా అమెరికా సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల తాగునీరు అవసరం గుర్తించి వాటర్ ప్లాంట్ ను అందించారు.500 లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంకు, గంటకు 100 లీటర్ల మంచినీటిని అందించే ప్లాంటు సుమారు రూపాయలు 50,000 విలువ కలిగిన ప్లాంట్ పాఠశాలకు అందజేశారు. గ్రేటర్ అట్లాంట తెలంగాణ సోసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్ అల్లాటి, ప్రెసిడెంట్ నవీన్ బత్తిని, చైర్మన్‌నవీన్ ఉజ్జిని అండ్ టీం సహకారంతో స్థానిక వెల్లుల్ల గ్రామ వాస్తవ్యులు బత్తిని శంకర్ గౌడ్ సారధ్యంలో రాచకొండ యాదగిరి, మిట్టపెల్లి సాయికుమార్ సమక్షంలో చంద్రశేఖర్ మండల విద్యాధికారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె నారాయణ మాట్లాడుతూ 300 కు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తమ పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించడం చాలా సంతోషంగా ఉందని, గ్రేటర్ అట్లాంట తెలంగాణ సొసైటీ టీమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తిని శంకర్ గౌడ్, రాచకొండ యాదగిరి,గుంటుక సదాశివ్, మిట్టపల్లి సాయికుమార్, ఉపాధ్యాయులు, మద్దిరాల గణేశ్, బత్తుల శివప్రసాద్, నారంబట్ల హరి ప్రసాద్, భూక్య భూమ, బెజ్జరపు దామోదర్, శ్రీ పెరంబుదూర్ లింబగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి సాయం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజాకలం) :మున్సిపల్ కార్మికుడు కారం లక్ష్మణ్ భార్య కారం రచన అనారోగ్యం కారణంగా గత వారం రోజుల క్రితం మృతి చెందగా, తోటి కార్మికుని భార్య మృతి కి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది అందరూ కలిసి సహాయం రూపాయలు 8100 వారి కుటుంబ సభ్యులకు అందించారు.మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ తోటి కార్మికుని భార్య మృతి చెందగా కార్మికులంతా కలిసి సహాయం చేయడం జరిగిందని తెలిపారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా కార్మికుల తరపున సహాయం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లంక శ్రీకాంత్, సుమన్, ఉల్లెందుల శీను, భానుచందర్, నవీన్, ముజీబ్, అశోక్, నిజాం పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ నాయకుల పరమార్శ

రుద్రంగి, ఏప్రిల్ 03, (ప్రజాకలం ప్రతినిధి)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మంజలకేంద్రానికి చెందిన ఎర్రం నవీన్ అనే విద్యార్థిపై పోలీసులు అక్రమ కేసు పెట్టి జైలుకు పంపగా నవీన్ కుటుంబ సభ్యులను సిపిఎం నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవీన్ బెయిల్ కోసం సీపీఎం పార్టీ ప్రయత్నిస్తుందని



అన్నారు. ఆకుపచ్చని అడవులను తొలగించవద్దని విద్యార్థులు నిరసన తెలుపుతే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల చేత లాఠీ చార్జీలు చేపిస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను మళ్ళీ రేవంత్ సర్కార్ తిరిగి లాక్కోవాలని చూడడం బాధాకరమని అన్నారు. కార్పొరేట్ కంపెనీల కోసం యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టారని, సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని ఆపాలని అలాగే విద్యార్థులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరమార్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూసం రమేష్, జగిత్యాల జిల్లా కమిటీ సభ్యుడు తిరుపతి నాయక్, జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యురాలు మరియు రుద్రంగి మండలం బాధ్యులు జవ్వాజి విమలక్క, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాబు ఉన్నారు.

# మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్‌లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్‌ఎస్‌ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్ బీజేపీ వర్గాల్లోనూ హాట్ టాపిక్‌గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్‌ఎస్‌ఎస్ కసరత్తు మొదలుపెట్టింది.. అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. “మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10–11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు” అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్‌ఎస్‌ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపి స్నేహం ఆర్‌ఎస్‌ఎస్ బీజేపీకి అనుబంద సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్‌పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని” అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళులర్పించారు. ఆర్‌ఎస్‌ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్‌పూర్‌లో దివంగత ఖీూా చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

## శ్రీరామనవమి ఉత్సవాలను సక్సెస్ చేయాలి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజాకలం) :మండలంలోని వేంపేట గ్రామంలో శుక్ర, శని, ఆది మూడు రోజులు శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.శ్రీరామ కృష్ణ సంకీర్తన మండలి 56 వార్షికోత్సవం శ్రీ సత్యానంద ఆశ్రమ పీఠాధిపతులు ఆచార్య శ్రీహరి తీర్థ స్వాముల వారి ఆధ్వర్యంలో పలువురు పీఠాధిపతులు పాల్గొని ఉదయం, భగవద్గీత పారాయణం తర్వాత హవనము పది గంటల నుండి స్వామీజీల సందేశం సాయంకాలం నామ సంకీర్తనలు పిఠాధిపతిలచే ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు.ఆదివారము శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మెట్ పల్లి పట్టణ భక్తులు వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణం వీక్షించి వారి ఆశీస్సులు పొందగలరని కోరారు.



## సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయమే

- మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి
- రాయికల్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన మాజీ మంత్రి



రాయికల్ ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి)
సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయమే అని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల్ రోడ్ 1, 8 వార్డులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రజా పంపిణీ వ్యవస్థ నిరుపేద వర్గాలకు నిత్యావసర వస్తువులు ప్రభుత్వపరంగా పంపిణీ కార్యక్రమం దేశంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని అందరికీ ఉన్నది కానీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఆహార భద్రత చట్టాన్ని రూపొందించారని, దానికి అనుగుణంగా పేదవాడికి ప్రధానంగా నిత్యవసర వస్తులైన బియ్యం పంపిణీలో కొంత మంది మేము ఇంత ఇస్తున్నాం అని మాట్లాడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలి అన్న ఆలోచన దేశంలో ఉన్న ఏ రాష్ట్ర ప్రభుత్వానికి రాలేదని, కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఆలోచన చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో మంచి ఆలోచనతో ప్రజా వినియోగానికి సంబంధించి ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా మధ్య దళారీ వ్యవస్థను అరికట్టే విధంగా సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టారన్నారు. ఈ సన్న బియ్యాన్ని సేకరణ అనేది ప్రభుత్వానికి ఏ విధంగా అనేది ఆలోచించి సన్నరక వరి ధాన్యానికి క్వింటాలు 500 రూపాయలు బోనస్ కల్పించాలని భావించామని, ఈ సన్న రకానికి కల్పించడం ఖరీఫ్ లో ఆరంభించామన్నారు. ఉచిత రవాణా సౌకర్యం మహిళలందరికీ ఉచిత రవాణా సౌకర్యం కనీసం 600 రూపాయలు ప్రతినెల మహిళకు ఉచిత రవాణా ద్వారా ప్రభుత్వం ద్వారా ప్రయోజనం లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు రైతాంగానికి రైతు భరోసా కల్పిస్తున్నామని, ఎకర సంవత్సరానికి 12,000 రూపాయలు పంటకు 6 వేలు నెలకు 1000 రూపాయలు వస్తున్నాయన్నారు. భూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబ్ కార్డ్ ఎనర్జిఎస్ ద్వారా 12,000 రూపాయలు నెలకు 1000 రూపాయలు రైతుకు రైతు కూలీలకు ప్రభుత్వం ద్వారా లభిస్తుందన్నారు. అంతె కాకుండా మహిళా శక్తి ద్వారా ప్రతి మహిళకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి మహిళ కనీసం లక్ష రూపాయలు రుణం పొందిన ప్రభుత్వం ద్వారా నెలకు 1000 రూపాయలు పొందుతున్నారు. ప్రజాపాలన లో మహిళలకే పెద్ద పీట ప్రజాపాలనలో ప్రతి మహిళకు లబ్ది చేకూర్చటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కడకుంట్ల వర్షిని, సామల్ల లత, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్, మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, గడ్డం గంగారెడ్డి, ఏద్దండి దివాకర్, పొన్నం శ్రీకాంత్, భూమా గౌడ్, కోల రవి, ఆనందం, గోపాల్, నరేష్, రాకేష్ నాయక్, అశోక్, రాజీవ్, సాగర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఖాళీగా ఉన్న ఆ గది కంటతడికి కారణమైంది

రుద్రంగి, ఏప్రిల్ 03, (ప్రజాకలం ప్రతినిధి)
పది తదుపరి ఆగుతుంది పాఠశాలతో మీ ప్రయాణం ...
కానీ ఇదే అవుతుంది మీ గమ్యానికి మొదటి ప్రస్థానం ... మీ ఊహల ఉన్నత చదువుల భవంతికి కనబడని పునాది ఈ పది...
చెప్పు కోవాలి ఎదిగిన మీ స్థాయి ఎగ్జాంపుల్ ఎప్పటికి ఈ విది...
విద్యా ర్థుల భవిషత్ బంగారం అవ్వాలనే కోరుకుంటుంది ఉపాధ్యాయుల మది...
అందుకు అహర్నిశలు కష్టపడానికి వారికి అడ్డురాదు ఏది...
మంచి చెడులకు మిమ్మల్ని మందలించిన ఆ క్షణాలు ...
మీరు మార్గదర్శకులుగా మారడానికి కావాలి కారకాలు ...
విద్యార్థులుగా గడిపిన రోజుల్లో చేసిన చిలిపి పనులు మర్చి పోవడానికి లేదు ప్రతీది...
మీరు లేక మీ జ్ఞాపకాలు చేస్తున్నాయి ప్రతి నిమిషం యాది...
నిఘానేత్రాలు లేనిచోట మీ నీలి వ్రాతలు ...



వాష్ రూముల్లో అన్ వాంటెడ్ వాల్ పెంటింగులు ...
బెంచిలపైన మీ బ్యాచ్ బార్ కోడ్ లు...
జూనియర్ లపై చూపిన జులుంలు...
మాస్టార్ల పై వేసిన చాటు మాటు సెటైర్లు...
వద్దని వారించినా మీరు చేసిన వానర చేష్టలు...
ఇవన్ని కావాలి పది వరకే పరిమితం....
ఇకపై రావాలి ప్రవర్తనలో పరివర్తనం...
అందరితో పొందాలి అభినందనలు ఆపరిమితం
కానీ...
ఇక నుండి మీరు పాఠశాలను వదిలేస్తున్నారనే వాస్తవం ...
నేటి నుండే మేము కోల్పోయినట్లుంది సమస్తం ...
నిన్న టివరకు హడావిడిగా ఉన్న పదవ తరగతి...
నేడు మారింది నిర్మానుష్య నిశ్శబ్దానికి ప్రతినిది...
అందుకేనేమో....
రెక్కలు వచ్చిన పక్షులు గూడు ను వదిలినట్లు ...
మీరు పాఠశాలను వీడిన ముచ్చట్లతో...
ఖాళీగా ఉన్న ఆ గది మాకంటతడి కి కారణమైం ది...
ఏ బంధంలోనైన ఎదిగినకొద్దీ కొంత ఎడబాటు సత్యం ...
ఏడాది కో బృందంతో ఉపాధ్యాయులకు ఇది నిత్యం ...
–:రచన:–
హరినాథ్ రాజు చెన్నమాధవుని,
ప్రిన్సిపాల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రుద్రంగి

## ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



రాయికల్ ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ “విరించి–2025”వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ..... పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించాలని,సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు.వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు,కరాటే,పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు,డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది




మంత్రి దణసరి సీతక్క

మంగపేట ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి)
మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ అధ్యక్షతన జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు జైబాపు జై భీమ్ జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి సీతక్క అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం

- యువజన కాంగ్రెస్ నూతన కమిటీల ఏర్పాటుకు పిలుపు

పెద్దపల్లి,ఏప్రిల్ 03:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తామని జిల్లా ఇన్చార్జులు మేకల సాయి కిరణ్ రెడ్డి,తాటిపర్తి వినూత్న పేర్కొన్నారు.
గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన యువ జన కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా ఇన్చార్జులు మాట్లాడుతూ జిల్లా లోని అసెంబ్లీ,మండల స్థాయి కమిటీలను రద్దు చేసి,వెంటనే కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా,అసెంబ్లీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి సమీక్ష సమావేశానికి ముందు



కొత్త కమిటీల నివేదికను సమర్పించాలని కూడా ఆదేశించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని,జిల్లా ఇంచార్జ్‌లు మేకల సాయికిరణ్ రెడ్డి,తాటిపర్తి వినూత్న కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్,అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్, రామగుండం అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎండీ. నాజిమ్,ఇతర జిల్లా,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ముగిసిన ఏఐ వర్క్‌షాప్

- విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేసిన చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో గత ఐదు రోజులుగా జరిగిన రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది.బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐ సాఫ్ట్‌వేర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఏఐ రంగంలో నైపుణ్యాలను పెంపొందించడానికి, భవిష్యత్తులో ఈ రంగంలో రాణించడానికి ఉపయోగపడుతుందని అశాభావం వ్యక్తం చేశారు.వర్క్‌షావ్‌ను విజయవంతం చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సాగర్



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రజాకలం) : పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లలిత అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని మైత్రి టైలర్ నిర్వాహకుడు సంకురి సాగర్ కు సమాచారం తెలుపగ సాగర్ వెంటనే స్పందించి బ్లడ్ సెంటర్ కి వెళ్లి రక్తం అందించారు. 5 రోజుల క్రితం సాగర్ ఎవరికైనా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉంటే చెప్పమని ఏ సమయంలో అయిన సరే ఫోన్ చెయ్యమని ఉదయ్ కుమార్ కి చెప్పడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం అవసరం అని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పందించి రక్తం అందించారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి రక్తదానం చేసిన సాగర్ ని బ్లడ్ సెంటర్ సిబ్బంది శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రవి రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ సామాజిక సేవకుడు ప్రవీణ్ పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో మెట్ పల్లి మున్సిపాలిటీకి ప్రశంసా పత్రం

### - ప్రజల సహకారంతో దక్కిన గౌరవం
### - మున్సిపల్ కమిషనర్ టీ మోహన్




మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజాకలం):ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 10 మున్సిపాలిటీలలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డ్, ప్రశంసా పత్రం లభించింది. కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను వసూలు లో మెట్ పల్లి మున్సిపాలిటీ రూ 3.94 కోట్లకు గానూ రూ 3.50 కోట్లు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ హైదరాబాద్ లో జరిగిన సమావేశ కార్యక్రమంలో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మోహన్ వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ కార్డుల పై ప్రధాని మంత్రి ఫోటో పెట్టాలని తాహసిల్దార్ కు వినతి

### - సొమ్ము ఒక్కరిది సోకు మరొక్కరిది - బీజేపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు డిమాండ్

ఎండపల్లి, ఏప్రిల్ 03 : ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమం లో భాగంగా జారీ చేసే కార్డుల పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి ఫోటోను ముద్రించాలని భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణి చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్లు గా ఉందని బిజెపి ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు విమర్శించారు. గత అయిదు సంవత్సరాల నుండి (కరోనా సమయం నుండి) ఇప్పటి వరకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణా లోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ప్రతి ప్రజాపంపిణీ కేంద్రాల నుండి కేంద్ర ప్రభుత్వం తరుపున నెలకు 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో బియ్యం మాత్రమే ఇచ్చు కుంటూ 6 కిలోల బియ్యం రాష్ట్ర ప్రభుత్వం తామే ఇచ్చుకుంటున్నా మని చెప్పుకోవడం సిగ్గు చేటు కాబట్టి తెలంగాణా రాష్ట్ర ప్రభు త్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డుల పై ముఖ్యమంత్రి ఫోటో సంభంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు ప్రోటో కాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని మండల అధ్యక్షులు రావు హన్మంత రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే నేడు



గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి లో తొంబై శాతం నిధులు కేంద్రానివేనని అభివృద్ధి పనులు జరిగిన చోట కేంద్ర ప్రభుత్వం వాటాను రాష్ట్ర ప్రభుత్వం వాటాను సూచించే బోర్డులను ఏర్పాటు చేసి పార దర్శకమైన పాలనను అందించా లని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ను చిన్న చూపు చూస్తుందని అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభు త్వం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తుంటే అవి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని ఎమ్మెల్యేలు చెప్పు కోవడం సిగ్గుచేటని తెలియ చేయడం జరుగుతున్నది తెలంగాణ లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో నిత్యావసర సరుకులు పంపిణి చేసే ప్రతి చోట ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలని లేనట్లయితే తామే ప్రధానమంత్రి ఫోటోను ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావు హన్మంత రావు మండల ప్రధాన కార్యదర్శులు మంచికట్ల రవి, పొన్నం నరేష్, మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం, ఓబిసి మోర్చ అధ్యక్షులు ఆమరగొండ దివాకర్ గౌడ్, మీడియా కన్వీనర్ జెల్ల శ్రీనివాస్, కార్యదర్శులు మేడిపల్లి రమేష్, పొన్నం కిరణ్, పానుగంటి మనోహర్, కిసాన్మోర్చ ఉపాధ్యక్షు లు ముచ్చర్ల రాజు, ఎస్ఈ మోర్చ ఉపాధ్యక్షులు జువ్వి వెంకటేశ్, సీనియర్ నాయకులు ఎలేటి భాస్కర్ రెడ్డి బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నట్లు మీడియా కన్వీనర్ జెల్ల శ్రీనివాస్ తెలిపారు.

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### - ఎస్ఐ టీవీఆర్ సూరి




మంగపేట ఏప్రిల్ 03 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో రామన్నగూడెం వెళ్లే క్రాస్ రోడ్డు వద్దా కుమ్మరి మోహన్ రావు తండ్రి నారాయణ 19 సంవత్సరాలు శంకర్రాజుపల్లి గ్రామం ఏటూరునాగారం మండలం ఎస్సి నేతకాని కులానికి చెందిన వ్యక్తి గంజాయిని మండలంలో కొంత మందికి సరఫరా చేయడానికి వస్తున్నా క్రమంలో పక్కా సమాచారం తో పోలీస్ లు అతనిని పట్టుకొని డ్రై గంజా 475 గ్రాములు సుమారు 25 వేల రూపాయలు విలువ గల గంజాయి ఒక చరవాణి స్వాధీన పర్చుకొని అతనిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ టీవీఆర్ సూరి ఓ ప్రకటనలో తెలిపారు.

## రైతులు ఆటో స్టార్టర్ వినియోగించవద్దు

### - ఆటో స్టార్టర్లు తొలగించుకొని నీరు, విద్యుత్ వృథా అరికట్టండి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజాకలం):వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా, భూగర్భ జలమట్టాలు శీఘ్రంగా పడిపోతున్నాయని, విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతున్నదని కావున రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని, ఆటో స్టార్టర్లతో వృథా చేయరాదని మెట్ పల్లి ఏడీఈ మనోహర్ తెలిపారు. మరో రెండు వారాల్లో వరి పంట కోత దశకు చేరుకోనుందని ఎవరైనా రైతులు ఆటో స్టార్టర్లను వినియోగించి అవసరానికి మించి నీటిని తోడడం వలన నీరు వృధాగా కాలువల్లో, వాగుల్లో పడిపోవడం వల్ల అనవసరంగా నీటితో పాటు విద్యుత్ కూడా వృధా అవుతుందని దానివల్ల భూగర్భ జలమట్టాలు కూడా అడుగంటి పోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియతో అవసరం ఉన్న రైతులకు నీరు అందకుండా పోతుందని, వారి పంటల పట్ల కూడా సామాజిక బాధ్యత వహించాలని సూచించారు. మెట్ పల్లి, మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 32 వేల వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు నడుస్తున్నాయని వాటికి నిరంతర ఉచిత విద్యుత్తు ప్రతిరోజు 11.22 లక్షల యూనిట్లు సరఫరా జరుగుతుందని తెలిపారు. 28 సబ్స్టేషన్ లు, 122 11కెవి ఫీడర్లు, 5 వేల




డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ ల ద్వారా నాణ్యమైన విద్యుత్ అందించుట కొరకు సిబ్బంది ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారని, ఏదైనా సరఫరాలో లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు. రైతు సోదరులు పంటలు పూర్తిస్థాయిలో చేతికి అందేంతవరకు అప్రమత్తంగా ఉండాలని నీటిని, విద్యుత్ ను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని, భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## రేషన్ సన్నబియ్యం పంపిణీ



పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం,మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం ప్రారంభమైంది. బ్రాహ్మణపల్లిలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజేందర్ పాల్గొని లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సన్నబియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గాండ్ల మల్లేశం, బొల్లం తిరుపతి,పిప్పాల శ్రీనివాస్,సూత్రపు పరమేశ్వర్,దాసరి రాజేశం,మేకల భాస్కర్,మూల రమేష్,పూదరి కిషన్,మ్యాకల రాజయ్య,ఓదెల రాజు,పడాల రాజయ్య,కాంపెల్లి చంద్రశేఖర్, గురిజాల లక్ష్మయ్య,నీలి రాజేశం,డీలర్ రవి,గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే రాగినేడులో ప్రారంభ కార్యక్రమంలో గుమ్మడి విజయ్,సోమ చంద్రయ్య,నాగపూరి తిరుపతి,తొడేటి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఏప్రిల్ 03 (ప్రజాకలం ప్రతినిధి)

వెంకటాపురం మండలంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో షాప్ నెంబర్ 4508008 సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పేదప్రజలకు పోష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు ఇది పేద ప్రజల ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ముఖ్యమంత్రి మరో మారు నిరూపించారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు అంతే కాకుండా ఈ ప్రభుత్వం చేపట్ట ప్రతి పథకం పేద ప్రజల మనస్సులోంచి పుడుతుందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా పౌరసరఫరా అధికారి,మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఏప్రిల్ 03 (ప్రజాకలం ప్రతినిధి)

వెంకటాపురం మండలంలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ పెళ్లి చేసి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒక్క కుటుంబానికి 1,00,116 రూపాయలు చొప్పున మొత్తం 28 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కలను సంబంధితలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### - పదవ తరగతి బ్యాచ్ 87-88 స్నేహితులు అందరూ కలిసి స్నేహితుని భార్యకు చేయూత

ఎండపల్లి, ఏప్రిల్ 03 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కడమండి బక్కయ్య ఇటీవల హార్ట్ ఎటాక్ తో చనిపోగా విషయం తెలుసుకున్న మృతిని చిన్ననాటి చదువుకున్న స్నేహితులు10వ తరగతి బ్యాచ్ (87-88) స్నేహితులు అందరూ కలిసి స్నేహితుడు మృతి చెందడంతో మృతునికి భార్య సుమలత ఇద్దరు కూతుళ్లు సాత్విక, సాహితి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మృతుని కుటుంబానికి స్నేహితులు తలా కొంత డబ్బులు 36,000 రూపాయలు జమచేసి మృతుని చిన్న కూతురు సాహితి పేరు మీద బ్యాంకులో 35 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండ్, వెయ్యి రూపాయలు ఖర్చులకు గాను బుధవారం రోజున ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ



సభ్యులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిడారి మొండయ్య అమరపల్లి నారాయణ, నడిగట్టు అంజయ్య, బొడ్డు రాజేశం, కోసన ప్రభాకర్, బుద్ధి రమేష్, దానిశెట్టి కిషన్, శంకర్, పెసరి స్వామి, కరిడే లచ్చయ్య, సత్యనారాయణ రావు, ఎర్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం పన్ను వసూళ్లలో ప్రథమ స్థానం

### - పురపాలక సంఘం కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి,ఏప్రిల్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 82.2 శాతం ఆస్తిపన్నులు వసూలు చేసి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని,అంతేగాకుండా 15వ ఆర్థిక సంఘం నిధుల మంజూరుకు అర్హత సాధించిందని పురపాలక సంఘం కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ ప్రజలకు పురపాలక సంఘం కమిషనర్ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే,2025-26 ఆర్థిక సంవత్సరములో ఎర్లీబర్డ్ స్కీమ్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నులో 5 శాతం మినహాయింపు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని,ఈ రాయితీ కేవలం ఏప్రిల్ 30, 2025 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. కావున పెద్దపల్లి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆ ప్రకటనలో కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన, సామూహిక హెూమాలు..

గోదావరిఖని, ఏప్రిల్ 03: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు గురవారం రేణుక ఎల్లమ్మ,జమదగ్ని మహర్షి,ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బాగంగా సామూహిక హెూమాలను ఆలయ ప్రతిష్టాపనా చార్యులు దుద్దిల్ల మనోహర అవధాని మరియు వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గౌడులు పెద్ద ఎత్తున హాజరై పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. నేడు రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే రేణుకామాత పరివార దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం చేయాలని, రేణుకామాత,జమదగ్ని మహర్షి మరియు పరివార దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గౌడ కులబాంధవులు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఉత్సవ కమిటి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరుగు హనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్,వంగ శ్రీనివాసు గౌడ్,బాలసాని,



కొమురయ్య గౌడ్,కోట రవి గౌడ్, గడ్డం రవి గౌడ్,మోడెం సురేందర్ గౌడ్, బెందే నాగభూషణం గౌడ్, నేరెళ్ల భీమయ్య గౌడ్,పొన్నం అంజయ్య గౌడ్,పైడిపల్లి రామ్మూర్తి,పొన్నం విజయ్ కుమార్ గౌడ్,పొన్నం విద్య లక్మన్ గౌడ్,బండి రమేష్,మూల అశోక్ గౌడ్,మచిడి రాజుగౌడ్,ఐర్నేని యాదగిరి గౌడ్,నాగుల రమేష్, గుర్రం గోపి,మండ రమేష్ గౌడ్, మాచిడి,మహేందర్ గౌడ్,గున్నాల శ్రీదర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం

### - వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 3( ప్రజా కలం ప్రతినిధి )

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల లాభదాయకంగా ఉంటుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్. తిమ్మాపూర్ గ్రామ రైతులతో ఆయిల్ పాం పంట సాగు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయిల్ పామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ. ఆయిల్ పామ్ దిగుబడి, ఆయిల్ పామ్ సాగు లో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభలు గురించి రైతులకి వివరించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లు సాగర్, రవళిక, కంపెనీ ప్రతినిధి అక్షయ్, రైతులు పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ బృందం



ఎండపల్లి, ఏప్రిల్ 03 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిటుకు వర్షిణి, అశ్విత్ అనాధ పిల్లలకు మారేడుపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం గురువారం రోజున 60000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకు న్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, ఉపాధ్యా యుడు రమేష్ వారి సహచర ఉపాధ్యాయ బృందం సమిష్టిగా 60000 పోగు చేసి ఇరువురు అనాథ పిల్లల పేరున ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును త్వరలో వారికి అప్పగిస్తామన్నారు. ఆర్థికంగా ఆదుకున్న వారిలో భారతదేశంలో విద్య విషయంలో జిల్లా స్థాయిలో విద్య శిక్షణను అందిస్తున్న సంస్థ. ఈ సంస్థలు జిల్లా స్థాయిలో ప్రభుత్వ విధానా లను అమలు చేయడానికి సమ న్వయం చేయడానికి సహాయపడే జిల్లాస్థాయి విద్యా సంస్థలు అనా ధ పిల్లల బంధువులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలు పంచుకున్నారు అదే విధంగా ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు ప్రధానోపాధ్యా యుడు బొమ్మకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అనాథ పిల్లలకు అందించారు.

## మట్టి టిప్పర్లు పట్టుకున్న రెవెన్యూ అధికారులు..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 3 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లను గురువారం ఇబ్రహీంపట్నం రెవెన్యూ అధికారులు పట్టుకున్నట్లు తాహసిల్దార్ ప్రసాద్ తెలిపారు. మూల రాంపూర్, ఎర్దండి గ్రామాల్లోఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం...!!

**- ఆకలికి గురి కాకుండా పోషక ఆహారాసమృద్ధి రూపొందించబడుతుంది....!!**

**- ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.**



వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 03( ప్రజా కలం ప్రతినిధి:)

ప్రజాపంపిణి పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 6కిలోల చొప్పున సన్న బియ్యన్ని అందించేందుకు రాష్ట్రప్రభుత్వం కృషి చేసిందని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని నవాబుపేట్ మండల కేంద్రంలో ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ%ౌ% ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే ప్రభుత్వ ద్యేయం అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నవాబుపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 20 లక్షల రెండువేల 320 రూపాయల విలువ గల 20 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చక్ర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జయరాం,పిఎస్ సిఎస్ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి, ఏఎంసి చైర్మన్ రాథోడ్ గీత సింగ్, ఏఎంసీ డైరెక్టర్లు, ఎండి ఖదీర్, కందాడ నరసింహారెడ్డి, తలారి కుమార్, చిట్టెప్పుడు రాజశేఖర్ రెడ్డి,మండల అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆమె కళ్ళు.. ఇద్దరికీ చూపు..!

**- గుండెపోటుతో మహిళా మృతి**

**- ఆమె నేత్రాలను దానం చేసిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్**

గోదావరిఖని, ఏప్రిల్ 03: (ప్రజా కలం ప్రతినిధి)



గోదావరిఖనిలో చుక్క సత్తమ్మ (65) అనే మహిళ గుండెపోటుతో బుధవారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. విషాదంలో కూడా మరో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించడానికి, సత్తమ్మ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. స్థానిక మారుతి నగర్ లో ఎఫ్సీఐ రిటైర్డ్ ఉద్యోగి చుక్క రాజేశ్వరరావు, సత్తమ్మ దంపతులు నివాసమంటున్నారు. బుధవారం రాత్రి సత్తమ్మ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే బుధవారం రాత్రి మృతి చెందింది. గురువారం ఆమె నేత్రాలను దానం చేయడానికి భర్త రాజేశ్వరరావు, కూతుళ్లు అల్లుళ్లు పద్మ – రవికుమార్, ప్రణీత – కృష్ణాకర్, కుమారుడు కోడలు ప్రశాంత్ – సుష్మ ముందుకు వచ్చారు. దీంతో సత్తమ్మ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్ కు తరలించారు. కుటుంబ పెద్ద మరణించిన విషాదంలో కూడా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసి గొప్ప మనసును చాటుకున్నారని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి బీస్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

# రౌడీషీటర్స్ కి కౌన్సిలింగ్..

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**- రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా.. మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం పిడి యాక్ట్ అమలు చేస్తాం - పెద్దపల్లి డీసీపీ కరుణాకర్**

**- ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం**

గోదావరిఖని, ఏప్రిల్ 03: (ప్రజా కలం ప్రతినిధి)



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు మేరకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ..నేటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లు లలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదు అన్నారు. గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన కౌన్సిలింగ్ కు హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని డిసిపి హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే..జైలు పాలు అవడం తప్పదు అన్నారు. బిర్యాని ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదు అని, రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘ ఉంటుందని ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. మిమ్మల్ని ఎవరైనా ప్రలోభ పెట్టిన మీకేం కాకుండా మేము చూసుకుంటామని ధైర్యం చెప్పారు. ఎలాంటి నేరాలు పాల్పడకూడదు అని గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. “నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం” అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు రౌడీ షీటర్ అని మీ ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య కలిగించిన, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. హత్య నేరాలకు పాల్పడిన కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయాలని అధికారులు ను ఆదేశించారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు, నేరాలకు పాల్పడుతున్నారు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు. అది చట్టరీత్యా నేరం స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కొంతమంది రౌడీషీటర్లు నేర ప్రవృత్తి కలిగిన నేరస్తులు గంజాయి సరఫరా చేసే విషయంలో అమ్మే విషయంలో పాల్గొంటున్నారని సమాచారం ఉంది అలాగే గంజాయిని కొంతమందికి అలవాటు చేయించి వారి ద్వారా నేరాలు చేపిస్తున్నారని సమాచారం ఉంది. నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీటర్ లైన ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు పాల్పడినట్లు అయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినారు. పిడి యాక్ట్ అమలు చేస్తమన్నారు. రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. కొంతమంది ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించే సమయంలో రాళ్లు, చెప్పులు విసరడం, కర్రలతో కొట్టడం చేస్తున్నారు. ప్రతిదీ రికార్డు చేయడం జరుగుతుంది దాని ప్రకారం చేసిన చర్యకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది చట్టం నుండి తప్పించుకోవడం ఉండదు.రౌడీ షీటర్ ఉన్న వ్యక్తులు చేసే పనుల వల్ల సమాజంలో వారి కుటుంబ సభ్యులు అయినా భార్య పిల్లలు, తల్లిదండ్రులు, అన్నతమ్ములు, అక్క చెల్లెలు ఇతర బంధువులు ఇబ్బంది పడే సందర్భాలు చాలా ఉన్నాయి కాబట్టి రౌడీషీట్ ఉన్న ప్రతి వ్యక్తి తన ప్రవర్తన మార్చుకొని సమాజంలో సక్రమాణం మార్గంలో నడవాలని పేర్కొన్నారు.రౌడీ షీటర్ యొక్క పిల్లలు చదువుకున్న సందర్భంలో కానీ చదువుకొని ఉన్నత స్థానంలో ఇతర దేశాల్లో ఉన్నప్పుడు వారి పైన రౌడీషీట్ ఉన్నట్టయితే కనీసం వారి పిల్లలను కూడా చూడ్డానికి వెళ్లే అవకాశం ఉండదు. ఇది రౌడీషీటర్ ఉన్న ప్రతి వ్యక్తి గమనించాలని తెలిపారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని డిసీపీ అన్నారు. ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తు లను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెనాల్టీ విధానంలో మార్పులు చేసిన సింగరేణి యాజమాన్యం

**- అన్ని విభాగాలకు వర్తింప చేయండి - ఏఐటీయూసీ నాయకులు**



గోదావరిఖని, ఏప్రిల్ 03: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజరు శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకు వచ్చిందని,దీనివల్ల అనేక సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్లు, కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపశమనం కలుగుతుందని,సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఏఐటియుసి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ పా కే. వెంకటేశ్వర్లును సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య యూనియన్ ప్రతినిధులతో కలిసి పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ.. సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో పాత పద్ధతులే కొనసాగుతున్నాయని వాటిల్లో మారుతున్న పరిస్థితుల కనుగుణంగా కొన్ని మార్పులు తీసుకురావాలని ఆయన కోరారు. అనేక దపాలుగా సింగరేణి చైర్మన్, ఉన్నతాధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు పెనాల్టీ విధానములో తీసుకువచ్చిన మార్పుల వల్ల కాంట్రాక్టర్లకు తద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపయోగము ఉంటుందని,దీనివల్ల హాజరు కావలసిన కాంట్రాక్ట్ కార్మికుల్లో 25%వరకు గైరాజరైనప్పటికీ పెనాల్టీఉండదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల పైన ఒత్తిడి తగ్గుతుందని ఆయన అన్నారు.ఈ మార్పులను కేవలం సివిల్ డిపార్ట్మెంట్ లోనే కాకుండా పర్చేజ్ టెండర్స్,ఫారెస్ట్ విభాగం లో కూడా వర్తింప చేయాలని ఆయన కోరారు. రెగ్యులర్ గా నడిచే టెండర్ లను గ్యాప్ లేకుండా కంటిన్యూ చేయాలని, వెంటనే టెండర్లు పిలవాలని కోరారు.

**కన్వేయన్స్ వాహనాల 15% అడహక్ పేమెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలి.**

సింగరేణిలో నడుస్తున్న ప్రైవేటు వాహనాల డ్రైవర్ల సీఎంపిఎఫ్ క్రింద సింగరేణి యాజమాన్యం కట్ చేసుకుని తమ దగ్గర పెట్టుకున్న 15 శాతం అడహాక్ పేమెంట్ వల్ల అనేకమంది యజమానులు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.యూనియన్ లు ఐక్యంగా చైర్మన్ ను ఒప్పించి పరిష్కారానికి వేయించిన కమిటీ సమస్యల పరిష్కరించడానికి కృషి చేయాలని,ఈ విషయంలో తీవ్ర కాలయాపన జరుగుతుందని, దీని పై డైరెక్టర్ పా జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అందుకు డైరెక్టర్ పా దీని పై సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ ఫర్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు...



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రియల్ 03

నూతనంగా ఎన్నికైన భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ,కార్యవర్గ సభ్యులు కొత్తగూడెం లో జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ను భద్రాచలం లో జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కల్యాణానికి రావాల్సింగా బార్ అసోసియేషన్ సభ్యులుఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సబ్యులకు జిల్లా జడ్జి వసంత్ పాటిల్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్,జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాస చారి,కోశాధికారి పేరాల నాగరాజు,సంయుక్త కార్యదర్శి శారద పాల్గొన్నారు.

## సాయి మందిరంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రియల్ 03: జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం నాడు బాబా వారికి స్వర్ణ



ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు అష్టోత్తర నామార్చనలు జరిపారు. వేసవి కాలం దృష్ట్యా బాబా ఆలయం ముందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆలయ నూతన అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ ప్రారంభించారు. అలాగే మూగజీవాలకు నీటి తొట్టె ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కురిచేటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ టు కొమ్మనపల్లి వెంకటరమణ, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సండ్ర ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు ఏప్రిల్ 03( ప్రజా కలం న్యూస్)కూసుమంచి మండల పరిధిలోని గురువారం పెరిక సింగారం గ్రామానికి చెందిన సండ్ర ఉపేందర్, వారి సతీమణి ఇటీవల రోడ్డు



ప్రమాదంలో గాయపడి ఖమ్మం హాస్పటల్ చికిత్స పొంది పెరిక సింగారానికి వచ్చిన వారిని స్థానిక మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాలరావు, ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సండ్ర ఉపేందర్ రజినీలను గురువారం పెరిక సింగారం గ్రామంలో పరామర్శించారు. ఈ కుటుంబానికి మేము అన్నివేళలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో పలు హొటల్స్ తనిఖీ..!!

## పలు హొటల్స్ కి జరిమానాలు...!!

వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 03(ప్రజాకలం ప్రతినిధి)హొటల్స్ లో కల్తీ పదార్థాలు వాడకుండా వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్,శానిటేషన్ ఇన్స్పెక్టర్,హెల్త్ ఇన్స్పెక్టర్ ఏసుదాసు అన్నారు.వికారాబాద్ పట్టణంలోని పలు హొటల్స్,బేకరీలలోని ఫుడ్ ను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని,కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వికారాబాద్ పట్టణంలోని ఎల్.ఎన్ రెస్టారెంట్ కు రూ.2000 జరిమానా విధించడం జరిగిందని అన్నారు.దానితో పాటు మణికంఠ,చిప్పి,నాగప్ప హొటల్స్‌కు కూడా రూ.500 చొప్పున ఒక్కొక హొటల్స్ కు జరిమానా విధించినట్లు తెలిపారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని,ఈఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హొటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగింద న్నారు. ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని,అమ్మవద్దని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు శ్రీనివాస్,వినోద్ కుమార్,చెన్నయ్య,రాజు,ఆశయ్య,సిబ్బంది బాబా,జనార్దన్ తదితరులు ఉన్నారు.




## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

### -సీఎం చిత్రపటానికి మహిళా కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 03 (ప్రజా కలం)

సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం అని,సన్న బియ్యం పంపిణీ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మంచాల మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన,ఏ బ్లాక్ అధ్యక్షురాలు దూసరి లావణ్యల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు నిజమైన ఆహారభద్రత లభిస్తుందని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,బాలశివుడు గౌడ్,చీమల జంగయ్య,రమాకాంత్ రెడ్డి,ఎరుపుల రాజు,బాలయ్య, గ్రామ అధ్యక్షుడు సావద్ రాజు,సాయిలు,అజయ్,అనిల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి పేదోడు కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 03.

పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి. మండల పరిధిలో కోనాపూర్ గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను,ఇండ్ల స్థలాలను అందజేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో డీలర్ రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్, మాజీ వార్డు సభ్యులు తిప్పగౌని బాబుగౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు రామస్వామి, రాంబాబు, మిద్దె బాబు, శ్రీకాంత్, దుర్గ ప్రసాద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## సెంట్ జోసేఫ్ పాఠశాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### కందుకూరు మండల విద్యా శాఖ అధికారి కి వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ నగర కార్యదర్శి ఢిల్లీ భాను ప్రసాద్, టౌన్ జాయింట్ సెక్రెటరీ అమరేందర్

**కందుకూరు, ఏప్రిల్ 03, (ప్రజా కలం)**

ఏబీవీపీ కందుకూరు నగర శాఖ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సెంట్ జోసెఫ్ పాఠశాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కందుకూరు మండల పరిధిలో ని నేదునూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టీ జోసెఫ్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ విద్యను వ్యాపారంగా మలుచుకొని పాఠశాల విద్యార్థులతో ప్రచారం చేయిస్తూ మోసపురితంగా అమాయక విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. పాఠశాల సమయం లో కాకుండా ఒంటిపూట బదులు నడుస్తున్న సమయం లో రాత్రి 8:30 సమయంలో కందుకూరు చౌరస్తలో విధుల గుండ ప్రచారం చేపిస్తున్నారు. సి బి సి ఎస్ అనుమతి లేకున్న ఉన్నదని ప్రచారం చేస్తున్నారు, కాబట్టి మండల విద్యా అధికారి గా పాఠశాల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ఢిల్లీ భాను ప్రసాద్,టౌన్ జాయింట్ సెక్రెటరీ అమరేందర్, వీరపట్నం జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్,పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు ఢిల్లీ అనిల్, స్థానిక యూవకులు నరేందర్, సాయిబాబా, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు

**గజ్వేల్:03 ఏప్రిల్**
**( ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ రెండవ వార్డు క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదినం సందర్భంగా గురువారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించిన అనంతరం మోహన్నగారి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్నదని, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కప్ప భాస్కర్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్ల



ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,సమీం ,రాజు,చింటూ,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు


## వీహెచ్పీ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ వర్ధంతి



ఎల్లారెడ్డి ఏప్రిల్ 03 ప్రజా కలం ప్రతినిధి : చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహానికి విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపన కోసం చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన పరాక్రమాలను గుర్తు చేసుకుని స్మరించుకున్నారు. అనంతరం వారు జై భవాని... జై శివాజీ... వంటి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి బజరంగ్దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న టిజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 03 ప్రజా కలం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో తెలంగాణ జన సమితి



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం జనగణనతో పాటు కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనుమతించ కపోతే రాబోయే రోజుల్లో దేశం మొత్తం తిరిగి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మెప్పించేలా పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.

## సన్న బియ్యం పంపిణీతో పేదోడి కల సాకారం

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సురేష్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 03.

నిరుపేదలు కూడా సైతం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం ఇవ్వడం జరిగిందని రాంసాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జెగోళ్ళ సురేష్ అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో రెండు చౌక ధర దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెఱుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పేద, ధనిక అనే తేడా లేకుండా రేషన్ కార్డు కలిగిన ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండారి స్వామి, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి, మైసని రామకృష్ణ, డీలర్స్ మద్దూరి ఎల్లం, లక్క నాగమణి నాయకులు రాగి సిద్ధిరాములు, చిట్టమైన లింగం, మైసని ప్రభు, బిక్షపతి, కిచ్చుగారి స్వామి, అశోక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆత్మలింగ మహాగణపతి దేవస్థానములో ఘనంగా ముగిసిన యంత్ర ప్రతిష్ఠ,విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



మల్కాజిగిరి,ఏప్రిల్ 03(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి డివిజన్ బాల సరస్వతి నగర్ లో గల శ్రీ ఆత్మలింగం మహా గణపతి దేవస్థానంలో ఏప్రిల్1 మంగళవారం మొదలుకొని ఏప్రిల్ 3గురువారం వరకు అరుణాచలేశ్వర మరకత శివలింగ,పాలరాయి శివలింగ,బాల త్రిపుర సుందరి మాతృదేవత,శ్రీ బాల సుబ్రహ్మణ్య స్వామి నూతన దేవి దేవతల ఉపాలయాల దేవీ దేవతల విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా మూడు రోజులతో ముగిసింది.మంగళవారం రోజున మంగళ వాయిద్యా గోపూజ,శ్రీ గణపతి పూజ స్వస్తి పుణ్యవచనము, రక్షాబంధనము,దీక్షాధారణ పంచగవ్య ప్రాశన,యాగశాల ప్రదేశము,అఖండ దీపాస్థాపన,అంకురారోహణ, జలధివాసము హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. బుధవారము స్థాపిత దేవతార్చన,స్థాపిత దేవత హోమాలు మహ స్నపానము,చండీ హోమము,ఫలపుష్ప శయ్యాదివాసము, రాజుపచార పూజ హారతులు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఘట్టము గురువారం స్థాపిత దేవతార్చన , హోమాలు,గర్తన్యాసము, బీజన్యాసము ,రత్నన్యాసము, ధాతునాసనములు అనంతరము రోహిణి నక్షత్రయుక్త మేష లగ్న పుష్క రాంశ సుమూర్తమున శ్రీ శ్రీ శ్రీమాన్ హంపి విరుపాక్ష విద్యా భారతి తీర్థ స్వామి, శ్రీదేవి ఉపాసకులు శ్రీశ్రీ చిట్టి పెద్ది రామశర్మ వైదిక పర్యవేక్షణలో బ్రహ్మ శ్రీ ఆర్ శివ కార్తీక్ శాస్త్రి బ్రహ్మత్వమున బ్రహ్మశ్రీ మీ స్థల శివరామకృష్ణ వైదిక నిర్వహణ మహోత్సవ సుమూత్రమున యంత్ర ప్రాణ ప్రతిష్ట జరిగింది.అనంతరం అళాన్యాసము,నేత్రో న్మీలనము,భక్తులకు సందర్శనాభాగ్యము,మహా పూర్ణాహుతి తదనంతరం భక్తులకు ఆశీర్వవచన లతోపాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. గురువారం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని దేవీ దేవతలను దర్శించుకుని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బి వెంకటేశ్వరరావు,ఆలయ కమిటీ వారు పివిఎల్ కాంతారావు,పివి కృష్ణమూర్తి, సంజీవ్ కుమార్,రాధాకృష్ణ, ఉమామహేశ్వరరావు, సుందర్ రావు,యాదగిరి గౌడ్, సుందర్ రావు,కృష్ణారెడ్డి, వేణుగోపాల్ పటేల్,వెంకటేష్ గౌడ్,జూలూరి శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ మనోహర్,సారా మహేష్,డి మహేష్,దినేష్, లింగం,సాయి,లక్ష్మీ ఎలైట్ విల్లాస్ వంపుగూడ వాస్తవ్యులు,పెద్ద ఎత్తున కాలనీవాసులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య

### బాలాపూర్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 98వ జయంతి

బాలాపూర్, ఏప్రిల్ 03,(ప్రజా కలం)

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 98వ జయంతి బాలాపూర్ మండలం జిల్లాలగూడలో పూలమాలతో జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు శేఖర్ యాదవ్, దాసరి బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం.భుక్తి కోసం.వెట్టి చాకిరీ ముక్తి కోసం స్త్రీలపై అత్యాచారలు నిజాం కాలం పాలన లో దొరలు పట్వారి దేశముక్కులు జాగీర్దార్లు అరాచకాలను ఇష్నూరు గుండాల తూటాలకు బలైన నాటి వీర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య నాటి దొరల పాలనలో పేదలకు భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయడం జరిగింది ఇప్పటికీ పెట్టుబడిదారులు పెత్తందారులు భూ అక్రమాలకు పాల్పడుతున్నారని వీరి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గిరిజన సంఘం కార్యదర్శి రఘు,యాదయ్య చారి, నరసింహ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# డయాగ్నొస్టిక్ సెంటర్ కు భూమి కేటాయించాలి

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వినతి..


## స్థలం కేటాయింపు సహకరిస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి చెప్పిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ..

మహబూబ్ నగర్ (ప్రజాకలం ప్రతినిధి): రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పేదలకు తక్కువ ధరల్లో వివిధ పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు దయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటుకు భూమిని కేటాయించాలని మహబుబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాదులో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్, కార్యదర్శులతో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ కి వినతిపత్రం సమర్పించారు. సహకారం అందించడం ద్వారా జరగనున్న మంచి గురించి క్లుప్తంగా వివరించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దయాగ్నొస్టిక్ సెంటర్ కి భూమి కేటాయించి అధునాతన భవన నిర్మాణానికి చేయూత ఇవ్వాలన్నారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఎన్నో సంవత్సరాలుగా మహబూబ్ నగర్ ప్రజలకు ఆపత్కాలంలో సేవ అందిస్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువ రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి, అవసరమైన వారికి అందజేస్తుందని, మహబూబ్ నగర్ పట్టణంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దయాగ్నొస్టిక్ సెంటర్ కోసం అధునాతన భవనం అవసరం ఉందని గవర్నర్ కి ఎమ్మెల్యే వివరించారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సేవలు అమోఘం అని, పేద ప్రజలకు చేస్తున్న సేవలను ఇలాగే కొనసాగించాలని, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దయాగ్నొస్టిక్ సెంటర్ కు అధునాతన భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు చేయుటకు సహకరిస్తానని ఆయన ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. అనంతరం మహబూబ్ నగర్ విద్యా నిధి గురించి ఎమ్మెల్యేని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యా నిధి ఉద్దేశాలు, విద్యార్థులకు విద్యాతెలంగాణకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్, కార్యదర్శులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యాభివృద్ధికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దయాగ్నొస్టిక్ సెంటర్ కోసం అధునాతన భవన నిర్మాణానికి అన్నివిధాలా సహకరిస్తామని గవర్నర్ హామీ ఇచ్చారన్నారు.

అందుకు గవర్నర్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. గవర్నర్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ అజయ్ మిత్రా, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, రాష్ట్ర ఇసి సభ్యులు రమణయ్య తదితరులు ఉన్నారు.




# ప్రజలు ఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలి:మున్సిపల్ కమిషనర్.

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గురువారం రోజున, Dr MCR HRDI లో జరిగిన రివ్యూ సమావేశంలో శానిటేషన్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ఎల్ఆర్ఎస్ మరియు వివిధ అంశాలను సమీక్ష నిర్వహించారు. ఈరివ్యూలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ లో మంచి వసూలు సాధించినందుకు గాను కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డికి అప్రిసేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈసందర్భంగా కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ఆస్తి పన్నులు సమయానికి చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.



# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూర్/ఏప్రిల్ 03(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు ఖమ్మంపాటి సోమన్న జ్యోతి గార్ల కూతురు చందన శారీ ఫంక్షన్లో పాల్గొని ఆశీర్వదించిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆర్ అండ్ బి ఏఈ నిమ్మనగోటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టు రాంరెడ్డి, మందుల నరసయ్య, బెజగం ఆంజనేయులు ,మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# డెడ్ స్టోరేజీకి చేరిన మూసి నది

నల్గోండ : ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత అతిపెద్ద సాగు, తాగునీటి వనరుగా ఉన్న మూసీ రిజర్వాయర్ లో నీరు అడుగంటింది. జిల్లాలో వర్షాలు సరిగ్గా పడకపోవడం, వేసవిలో ఎండలు తీవ్రం కావడం, ఆయకట్టులో రెండు సీజన్లలో పంట సాగుకు నీటిని విడుదల చేయడంతో మూసీ రిజర్వాయర్లో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతోంది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసీ రిజర్వాయర్ ప్రస్తుతం 622 అడుగులకు పడిపోయింది. ఆయకట్టులో యాసంగి వరి పంటలు కోతకు రావడంతో ఇటీవల కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టుకు లీకేజీల సమస్య వేధిస్తుంది. పూడిక తీయకపోవడంతో క్రమంగా నీటి నిల్వ సామర్థ్యం 4 టీఎంసీల నుంచి ఒక్క టీఎంసీకి పడిపోయింది. మరోవైపు ఉన్న నీటి నిల్వలో ఆవిరి, సీపేజీ, లీకేజీ రూపంలో ప్రతిరోజూ 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. ఆయకట్టులో ప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించి వరి పంట కోతకు రావడంతో ఒకట్రెండు రోజుల్లో కాల్వలకు నీటి విడుదలను నిలిపివేయనున్నారు.



4.46 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్లో ప్రస్తుతం 0.75 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో 622 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా మరో ఎనిమిది అడుగుల నీరు తగ్గితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంటుంది.

615(0.5 టీఎంసీలు) అడుగులకు నీటిమట్టం చేరితే ఒండ్రుతో కూడిన నీరు మాత్రమే రిజర్వాయర్లో ఉంటుంది. కనీసం పశువులు తాగేందుకు కూడా వీలుండదు. మరో రెండు నెలలు గడిస్తే గాని వర్షాలు కురిసి రిజర్వాయర్లో లోకి నీరు వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు ప్రాజెక్టులో నీరు పూర్తిగా అడుగంటే ప్రమాదముందని అధికారులు అంటున్నారు.

# హెచ్‌సీయూ భూములను బరాబర్ వాపస్ తీసుకుంటాం

హైదరాబాద్ ఏప్రిల్ 3 ప్రజాకలం

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను బరాబర్ వాపస్ తీసుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సంద్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న పోరాటానికి, వారి పోరాట స్ఫూర్తికి బీఆర్ఎస్ పార్టీ తరపున, హైదరాబాద్ నగర ప్రజల తరపున హృదయపూర్వక సెల్యూట్ అన్నారు. హెచ్‌సీయూ విద్యార్థులది అసామాన్య పోరాటమని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా, కాకతీయ, శాతవాహన యూనివర్సిటీలో జరిగిన పోరాటాలకు ధీటుగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ వీరోచితంగా పోరాడుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

వది రోజులుగా విద్యార్థులు పోరాడుతుంటే.. కనీసం వారితో చర్చలు జరపడానికి కూడా ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదని మండిపడ్డారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను గుంటనక్కలు, పెయిడ్ బ్యాచ్ అనడం ముఖ్యమంత్రి, మంత్రుల అహంకారానికి నిదర్శనమన్నారు. అక్కడ జంతువులే లేవు. అవన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇమేజెస్ అని భట్టి విక్రమార్క తన కృత్రిమ మేధను బయట పెట్టుకున్నారని చురకలంటించారు. ముఖ్యమంత్రి రాష్ట్రానికి నియంతో ,బాసో కాదు. ఓ పెద్ద పాలేరు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రులైనా.. ఎమ్మెల్యేలైనా.. ఎమ్మెల్సీలైనా.. అందరూ పబ్లిక్ సర్వెంట్స్. ప్రజా సేవకులు మాత్రమేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి అనువంతైనా లేదని విమర్శించారు. మేం పాలకులం.. మీరందరూ మా కాలికింద చెప్పులు, బానిసలు అన్నట్టుగా ఒక విచిత్రమైన మానసిక రోగంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల సొమ్ముకు ప్రభుత్వాలు ధర్మకర్తలు మాత్రమేనని తెలిపారు. రోజుకు 18 గంటలు పని చేస్తా అని చెప్పుకునే రేవంత్ రెడ్డి కనీసం వది నిమిషాలు మనిషిలాగా ఆలోచించాలని కేటీఆర్ కోరారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా రోజుకు 18 గంటలు పని చేయకుండా ఒక పది నిమిషాలు ఒక తండ్రి లాగా, ఒక తాత లాగా భవిష్యత్ తరాల మీద సోయితోని ఆలోచించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు అర్ధరాత్రి దొంగలు లాగా అక్కడ పనులు ఎందుకు చేయిస్తున్నారు? పది రోజులు సమయం ఇవ్వండని కోర్టుకు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల్లాగా ఎందుకు అక్కడ చెట్లు కొట్టేస్తూ వన్యప్రాణులను చంపేస్తోందన్నారు. కోర్టు సెలవులను చూసుకొని సెంట్రల్ యూనివర్సిటీలో ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తుందని ఫైర్ అయ్యారు. శని, ఆదివారాలు ప్రజల మీదికి బుల్డోజర్లు ఎందుకు పోతున్నాయని హైకోర్టు సుప్రీంకోర్టులు చెప్పిన ప్రభుత్వానికి బుద్ధి రాదా.. ఇంగితం రాదా?, ఫుట్‌బాల్ ఆడడానికి సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తమతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జుట్టు లాగడం ఆడపిల్లల బట్టలు చింపడమే ప్రజా పాలనా?, హైదరాబాద్ భవిష్యత్తు కోసం, ప్రజల కోసమే సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు కొట్లాడుతున్నారు. అక్కడ వాళ్లకు ఇంచు భూమి కూడా లేదు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చి హెచ్‌సీయూలో చదువుకుంటున్న విద్యార్థులకు హైదరాబాద్ మీద ఉన్న ప్రేమలో ఇసుమంతైన రేవంత్ రెడ్డికి ఉందా?, అందరిని ఒప్పించి మా ప్రభుత్వంలో ఫార్మాసిటీ కోసం 14000 ఎకరాలను సేకరించాం. ఫ్యూచర్ సిటీ కోసం 14000 ఎకరాలను పెట్టుకొని ప్రజెంట్ సిటీని ఎందుకు ఖరాబ్ చేస్తున్నావు రేవంత్? అని కేటీఆర్ ప్రశ్నించారు.

పశ్చిమ హైదరాబాదులో ఉన్న ఒకే ఒక్క లంగ్స్ స్పేస్.. సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాలు. దాన్ని ఎందుకు నాశనం చేస్తున్నారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. తమ గూడును చెదరగొట్టొద్దని అక్కడి నెమళ్లు, పశువులు అరుస్తుంటే, ఏడుస్తుంటే ప్రభుత్వంలోని ఏ ఒక్కరికి బాధనిపిస్తలేదా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటం మీద రెండు రోజులుగా కేసీఆర్ మా పార్టీ నేతలతో పాటు హైదరాబాద్ కు చెందిన కొంతమంది ముఖ్యులతో మాట్లాడుతున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సాధించామని ఆయన గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో 270 కోట్ల మొక్కలు నాటి హరిత విప్లవాన్ని సృష్టించామన్నారు. హైదరాబాదులో 7.7శాతం గ్రీన్ కవర్ పెరిగిందని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో, గ్రీన్ కవర్ ను పెంచడంలో తెలంగాణ దేశంలోని నెంబర్ వన్ గా నిలవడం మేము సాధించిన రికార్డ్ అన్నారు. పదేళ్లలో భారతదేశంలోని మెట్రో నగరాల్లో అత్యధికంగా పచ్చదనం పెరిగిన నగరం హైదరాబాద్ టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు.

2021లో అత్యధికంగా గ్రీన్ కవర్ పెరిగిందని భారత ప్రభుత్వం పార్లమెంట్లో సమాధానం ఇచ్చిందని, పల్లెల్లో 13657 ఎకరాల్లో 19472 ప్రకృతి వనాలు పెట్టామన్నారు. మండల స్థాయిలో 2011 బృహత్ ప్రకృతి వనాలను 6298 ఎకరాల్లో కేసీఆర్ ప్రభుత్వం పెట్టిందని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ చుట్టూ 108 అర్బన్ లంగ్ స్పేసెస్ ను ఏర్పాటు చేశాం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్ల వెంట వందలాది కిలోమీటర్లు చెట్లను పెంచామని తెలిపారు. ప్రతి ఊరిలో నర్సరీ ఉన్న ఒకే ఒక్క రాష్ట్ర భారతదేశంలో తెలంగాణ ఒక్కటే అన్నారు. 14,864 నర్సరీలు తెలంగాణలో ఉన్నాయి. 270 కోట్ల మొక్కలు పెట్టిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని కేటీఆర్ వివరించారు. పర్యావరణ పరిరక్షణ గురించి మాకు ఎవరూ నీతులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలను కబ్జా పెట్టాలనుకుంటున్నారు. మేం ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఆ 400 ఎకరాల్లో మొత్తం తెలంగాణలోని అతిపెద్ద ఎకో పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి విసిరే బిస్కెట్లకు ఆశపడి ఆ భూమిని ఎవరైనా ఒక్క ఇంచు కొనుక్కున్నా ఖచ్చితంగా తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. అమెరికాలోని మన్ హట్టన్ లో ఉన్న సెంట్రల్ పార్క్ మాదిరిగా ఒక అద్భుతమైన ఎకో పార్కును సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు, హైదరాబాద్ ప్రజలకు గిఫ్టుగా అందిస్తామమని హామీ ఇచ్చారు. హైదరాబాదులో మమ్మల్ని ఏకపక్షంగా గెలిపించిన హైదరాబాద్ ప్రజలకు బహుమతిగా మేము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఇప్పుడు భూములు కొనుక్కున్న వాళ్లు తర్వాత మమ్మల్ని అనొద్దు అని ముందే హెచ్చరిస్తున్నానని కేటీఆర్ సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ విస్తరణ కాంక్షతోనే పనిచేస్తుంది.. మేం మాత్రం భవిష్యత్ తరాల కోసం ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల కోసం ఆలోచిస్తే రాజనీతిజ్ఞుడు తర్వాతి తరం కోసం ఆలోచిస్తాడని స్పష్టం చేశారు. కోర్టుల్లో బీఆర్ఎస్ హయాంలో కొట్లాడడంతోనే ఆ భూమి ఇవాళ తెలంగాణ ప్రజలకు దక్కిందని గుర్తుచేశారు. రియల్ ఎస్టేట్ కింద అమ్ముకోవడానికి మేము కొట్లాడలేదు. ఢిల్లీలాగా హైదరాబాద్ మారొద్దన్న ఉద్దేశంతో ఆ ప్రాంతంలో ఒక అర్బన్ లంగ్స్ స్పేస్ ఉండాలన్న దూర దృష్టితో మేము కొట్లాడామని తెలిపారు.

ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గకపోతే, నిర్ణయాన్ని మార్చుకోకపోతే హైదరాబాద్ ప్రజలతో పాటు పెద్ద ఎత్తున మా పార్టీ కార్యకర్తలం, ప్రజా ప్రతినిధులు అందరం హెచ్‌సీయూకి మార్చ్ లాగా తరలి వెళ్తామని కేటీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజ్యసభలో మా ఎంపీలు సురేష్ రెడ్డి వద్దిరాజు రవిచంద్ర, ఈ విషయాన్ని లేవనెత్తారు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ విద్యార్థులకు న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. ఇది రాజకీయ కొట్లాట కాదు.. హైదరాబాద్ భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. ఈ పోరాటంలో మాతో కలిసి వచ్చే పర్యావరణవేత్తలకు అండగా ఉంటామని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఎంత జీవ వైవిధ్యం ఉందో ప్రభుత్వానికి అంచనా లేదని విమర్శించారు. యుద్ధానికి పోయినట్టుగా ఈ ప్రభుత్వం హెచ్‌సీయూపై దండయాత్రకు వెళ్లిందని చెప్పారు. రోహిత్ వేముల మరణంపై నిరసన తెలపడానికి హెచ్‌సీయూకి రాహుల్ గాంధీ వస్తే.. ప్రభుత్వ ఎస్కార్ట్ తో మేము రెండుసార్లు తీసుకెళ్లామన్నారు.

కానీ ఇవ్వాళ అదే హెచ్‌సీయూలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల బట్టలు చించి జుట్టు పట్టుకొని పోలీసులతో కొట్టిపిస్తుందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా మొహబ్బత్ కి దుకాణ్ లా కాదు నఫరత్ కా మకాన్ లాగా తెలంగాణ మారిందన్నారు.

రాహుల్ గాంధీ ఓ లాపతా లీడర్.. పొలిటికల్ టూరిస్ట్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చి ఇక్కడ విద్యార్థులతో కలిసి మాట్లాడాలి తమ ప్రభుత్వం చేస్తున్న పని ఏంటో వాళ్లకు వివరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఆర్డీపీలో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు కట్టడానికి మా ప్రభుత్వ హయాంలో పిలిచిన టెండర్లను ప్రజల నిరసనలతో రద్దు చేశామని గుర్తుచేశారు. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామిక లక్షణం అన్నారు. మరొకసారి చెప్తున్నా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలను మేము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాధీనం చేసుకుంటామన్నారు. అక్కడ ఓ అద్భుతమైన లంగ్స్ పేస్ ను ఏర్పాటు చేస్తాం, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటాం. జీవ వైవిధ్యాన్ని కాపాడుతామని కేటీఆర్ సూచించారు. మా ట్రాక్ రికార్డ్ చూసిన వాళ్లకు మా నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని అర్థమవుతుందన్నారు. ఎవరు కూడా ఆ భూముల్ని కొనవద్దు. ఆ వేలంలో పాల్గొనవద్దు. ఆ భూములు హైదరాబాద్ నగరానివి. ఇక్కడి ప్రజలకు మాత్రమే చెందుతాయని వెల్లడించారు. అందుకే హెచ్‌సీయూకి వెళ్లలేదు..



'పిల్లలు ఆందోళన చేస్తున్నారని.. వారితో కలవాలని మా నేతలు అంటున్నారు. మేం కూడా వెళ్లాలని ఆలోచించాం.. ఈ దుర్మార్గ కాంగ్రెస్ వాళ్లు మేం అడుగు పెట్టగానే.. బీఆర్ఎస్ వాళ్లు నడిస్తున్నారని అందుకే కొద్దిగా దూరం ఉన్నాం. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే.. హైదరాబాద్ ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులందరం హెచ్‌సీయూకి వెళ్తాం. ప్రభుత్వం వెనక్కి తగ్గి తీరాల్సిందే. ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టం. రాజ్యసభలో ఫ్లోర్ లీడర్ సురేశ్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గట్టిగానే మాట్లాడారు.

కేంద్రం జోక్యం చేసుకోవాలని.. హెచ్‌సీయూలో ఆందోళన జరుగుతుందని ప్రస్తావించారు. అట్లాగే హెచ్‌సీయూ విద్యార్థులు ఢిల్లీకి వెళ్తాం అపాయింట్‌మెంట్ ఇప్పించాలంటే ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిపించాం. వారికి మద్దతు ఇస్తున్నాం. లీగల్‌గా కొట్లాడుతున్న విద్యార్థులు, ఎన్‌జీవోలకు మద్దతు ఇస్తాం. ఇది రాజకీయ పోరాటం కాదు.. హైదరాబాద్, తెలంగాణ భవిష్యత్ కోసం పోరాటం. భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న వారికి మద్దతుగా ఉంటాం' అని హామీ ఇచ్చారు.

మంత్రులవి పనికి మాలిన మాటలు..

'మంత్రులు పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నరు. ఎక్కడ ఏం ఉందో వివరాలన్నీ ఉన్నయ్. ఇది నా రిపోర్ట్ కాదు. ఇండిపెండెంట్ ఏజెన్సీలు, హెచ్‌సీయూలో ఉండే ప్రొఫెసర్లు తయారు చేసిన రిపోర్ట్‌లో బోలెడు విషయాలు ఉన్నాయి. భూముల్లో చెరువులు, తాబేళ్లు, నెమళ్లు, జంతువులు ఉన్నయ్. ఇవన్నీ హెచ్‌సీయూ,హెచ్ఆర్‌సీ వెబ్‌సైట్‌లో వివరాలు ఉన్నాయి. యుద్ధానికి ఎలాగైతో వెళ్తారో.. మిలటరీ ట్యాంకులు వేసుకొని వెళ్లినట్లుగా దొంగలా బుల్డోజర్లు మోహరించింది. అక్కడ ఉండేది ఒకటి రెండు కాదు జంతువులు. అక్కడ నివసించే వారికి తెలుస్తుంది. రాహుల్ గాంధీని చివరగా అడుగుతున్నాం. పెద్దపెద్ద ఉపన్యాసాలు, మాటలు చెబుతుంటారు. మీరు ఆనాడు రోహిత్ వేముల విషయంలో.. మీరొస్తే హెచ్‌సీయూలో నిరసనలో పాల్గొనే ప్రజాస్వామిక పరిస్థితి ఆ నాడు కేసీఆర్ పాలనలో ఉండేది. మీరు, మీ ప్రభుత్వం ఏం చేస్తుంది ఇవాళ? ఆడపిల్లల జుట్లు జుంగడం, బట్టలు చినిగేలా కొట్టడం.. లాఠీఛార్జ్‌లు చేస్తున్నారు?' అంటూ మండిపడ్డారు.

రేవంత్‌రెడ్డికి ఇంకా అర్థం కావడం లేదు..

'హైదరాబాద్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ క్యాంపెయిన్ రన్ చేశారు ఆ మధ్యలో.. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్లు ఎస్ఆర్‌డీపీ కింద.. సేవ్ కేబీఆర్ అంటూ క్యాంపెయిన్ ప్రారంభించారు 700 చెట్లు కొట్టేస్తున్నారని. అక్కడ కేబీఆర్ వాకర్స్ నిరసన తెలిపితే మేం వెనక్కి తీసుకున్నాం. వాళ్ల కోసమే చేస్తున్నాం.. వాళ్లు వద్దనప్పుడు కేసీఆర్ ఆపేయాలని అన్నారు. ప్రజాస్వామిక లక్షణం ఆ పని చేస్తారు. ప్రజలు ఎప్పుడైనా ఏదైనా చెబితే వింటారు. నా అంత గొప్పవారు లేరనుకుంటే రేవంత్‌రెడ్డిలా ఉంటది. రేవంత్ అక్కడ ఏం లేవంటారు.. జింకలను పట్టుకొని నెహ్రూ జులాజికల్ పార్క్‌లో పెట్టారు.



# తుర్కపల్లిలో దంచి కొట్టిన వర్షం

తుర్కపల్లి, ఏప్రిల్ 03,(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసింది . మండల కేంద్రంలో పత్తిపాటి హనుమంతరావు, కళాశాకం అమరేందర్ లకు చెందిన రెండు ఇండ్లు, ఏషాల కృష్ణ కారు పై చెట్లు కూలడంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మామిడి చెట్లు పూర్తిగా మామిడికాయలు రాలిపోయాయి. మండలంలో అన్ని గ్రామాల్లో కురిసిన రాళ్ల వర్షానికి ఊహించని పంట నష్టం జరిగింది. ఆరుకాలం కష్టం చేసి పండించిన పంట పూర్తిగా నష్టం వాటిల్లడంతో రైతులు ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వర్షంతో పాటు గాలి దుమారం రావడంతో చెట్లు కూలడంతో కరెంటు స్తంభాలు విరిగిపోయి కరెంటు పూర్తిగా అంతరాయం ఏర్పడింది.

# పేదలందరికి...సన్న బియ్యం

తుర్కపల్లి, ఏప్రిల్ 03,(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజలకు సన్నబియ్యం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల నర్సింలు, మెరుగు సత్యం, ఆకుల శ్రీనివాస్, పలుగుల జనార్దన్, చిన్నరాజు నవీన్, పలుగుల వెంకటేశ్వర్లు, గడ్డమీది వేణు, ప్రకాష్ ,మహేందర్, నరేందర్ ,కైలాష్ ,నారాయణ, ప్రశాంత్ ,సుజిత్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,అంగన్వాడీ టీచర్లు నారా భాగ్య ,పలుగుల సరిత ,రేషన్ డీలర్ నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం

తుర్కపల్లి, ఏప్రిల్ 03,(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఈనెల 6వ తేదీన నిర్వహిస్తున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను దేవాలయ నిర్మాణ దాత కోల



ఆంజనేయులుకు గురువారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కొండాపూర్ గ్రామస్తులు అందజేశారు .ఈ కార్యక్రమంలో సింగం వెంకటేశం, గోనె జహంగీర్, కొంద్ర ముత్యాలు ,ధర్మారం యాదయ్య, ఓర్సు బిక్షపతి, మద్దూరి మల్లేశం, తుటి లచ్చయ్య కొన్నే కరుణాకర్, గోనే విజయ్, పల్లపు మహేందర్, పాల్గొన్నారు

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి:బాలనగర్ డిసిపి.




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జీడిమెట్లలోని ఐలా కార్యాలయంలో జీడిమెట్ల పిఎస్‌లోని అన్ని పారిశ్రామికవేత్తలు అధికారులతో ఇండస్ట్రియల్ ఫైర్ సేఫ్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ ఏసిపి హన్మంత్ రావు, ఎడిసిపి & ఎసిపి బాలానగర్ డివిజన్ అనురాధ, టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్, మేడ్చల్ – సిద్దిపేట జోన్ శ్రీనివాస్, ఎడిఎఫ్ఓ టిఎస్ ఫైర్ డిపార్ట్‌మెంట్ పిడిఎస్ఎన్ రాజు, ఐఎల్ఏ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, మాజీ చైర్మన్, ఐలా జీడిమెట్ల. హైడ్రా, విద్యుత్ శాఖ, జలమండలి అధికారులు సమావేశంలో ఈ క్రింది అంశాలపై మాట్లాడారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధిత ప్రభుత్వ విభాగాల నుండి లైసెన్స్‌లు, NOC తప్పనిసరి అవసరం అన్నారు. ప్రతి పరిశ్రమలో అగ్నిమాపక పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు, నీరు మొదలైన వాటికి తగిన వనరులు కంపెనీలు మరియు ఉద్యోగులకు బీమా తప్పనిసరి అమలు చేయాలని సూచించారు. అగ్ని ప్రమాదాల తర్వాత మానవ నష్టం మరియు ఆస్తి నష్టాన్ని నివారించడానికి తక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10, 11,12 డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని.




అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, ఆప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియాబేగం, కడియాల ఇందిర, శ్రీనివాస్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, ఏలూరు సత్య(నాని), కృష్ణంరాజు, శ్రీశైలం యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, విజయ్, వర్మ రాజు, రమేష్, శ్రీనివాస్ రాజు, లింగాల గంగాధర్, రాజిరెడ్డి, వంగా శ్రీనివాసరావు, ఫణి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, నవీన్, శ్రీనివాస్, విష్ణు, సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు వర్మ రాజు, చిరంజీవి, వీరబాబు, రాంచందర్ నాయక్, రఘు, వీరబాబు, పితాని శ్రీనివాసరావు, ఎం శ్రీను, మొరంపూడి శ్రీనివాస్, హరియా నాయక్, సాయి, లోకంద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ (లడ్డు), కోటేశ్వరి, మౌలేశ్వరరావు, మల్లికార్జున్, నవ్య, సురేందర్, మౌళీశ్వర్, తులసి దాస్, రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మురళి, హరీష్, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, గిరీష్,జీతూ, శ్రీదేవి, యశోద, లక్ష్మి, యాదవ్, రామానాయుడు, గోలి శ్రీనివాస్, సత్తి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాము, రాధా, అమరావతి, సరితా, బిక్కన్ షా, సత్యవతి, దేవి, శివకుమార్, పవన్, సుబ్బు, మొహ్మద్, దినేష్, వెంకట్ రావు యాదవ్, నవీన్, రఘు, వీణ రెడ్డిలు పాల్గొన్నారు.

# భాజపా కార్యకర్తలు ప్రత్యక్ష కార్యక్రమాల్లో పాల్గొనండి: విఘ్నేశ్వర చారి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

గండిమైసమ్మ చౌరస్తా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విఘ్నేశ్వరచారి స్టేట్ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు దాసరి శ్యాంరావ్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఏప్రిల్ 6వ తేది పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపాలిటీ పరిధిలో 9 గ్రామాలు రెండు తండాలు వివిధ కాలనీలలో పార్టీ జండా



ఆవిష్కరణ ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం అదేరోజు శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమంల ప్రతి బీజేపీ నాయకులు కార్యకర్తలు తప్పకుండ పాల్గొని సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఏప్రిల్ 14వ తేది భారతరత్న డా బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నాలుగు రోజుల ముందు నుండే బీజేపీ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు మరియు డిసెంబర్ 25న భారతరత్న అటల్ బీహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సువరిపాలన దినోత్సవాలు నిర్వహించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఈకార్యక్రమంలో జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ ఏ మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు డి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ భానుగౌడ్, మున్సిపల్ మహిళామోర్చా అధ్యక్షురాలు ఎన్.రోజా, ఎం.వెంకటేష్ నాయక్,శ్రీధర్ గౌడ్, రాజ్ కుమార్, చిన్నా ముదిరాజ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీతో ప్రజలకు మేలు

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 3 ప్రజాకలం:సన్నబియ్యం పంపిణీతో ప్రజలకు మేలు జరుగుతుందని భువనగిరిఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కూలిపోయే ప్రాజెక్టుల మీద డబ్బులను ఖర్చు చేశారే తప్పా ఏనాడు పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి,జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజ, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్,మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య,పబ్బు ఉపేందర్,గరిసె రవి,బాతరాజు బాలనరసింహ,కొండురు భాస్కర్,ఐటిపాముల రవీందర్,కొండురు సాయి, సయ్యద్ పాష,మైసొల్ల ప్రవీణ్,ఎమ్మె లింగస్వామి,వరుణ్, తదితరులు పాల్గొన్నారు..



# స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి తిరుప్పావడ సేవ


**శోభాయిమానంగా స్వర్ణగీరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం..**

**స్వర్ణగిరిలో 2800 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ.**


**మాడ వీధుల్లో సుభాయమానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవం.**

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 03 ( ప్రజా కలం ప్రతినిధి)

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగీరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా



వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 03 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ కంటి ఆసుపత్రి బాన్సువాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఈ రవీంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతూ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు నేత్ర వైద్య సహాయ అధికారి హరికిషన్ రావు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 47 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 9 మందికి మోతి బిందువు ఉన్నట్లు గుర్తించామని వారిని కంటి ఆపరేషన్ కొరకు లయన్స్ ఐ హాస్పిటల్ బాన్సువాడకు సిఫారసు చేశామన్నారు. అలాగే 21 మందికి దృష్టి లోపాలున్నట్లు గుర్తించి వారికి స్పెటికల్స్ రాశామని, మరో ఇద్దరికీ శస్త్ర చికిత్స కోసం హైదరాబాదులోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ దీపక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# దాహం తీర్చే చలివేంద్రాలు


## మానవత్వం చాటున్న మురళి ముదిరాజ్

కంటోన్మెంట్ :ఏప్రిల్ 2 ప్రజా కలం ప్రతినిధి:
వేసవి ఎండలు మండుతుంటే, ప్రయాణికులు స్థానిక ప్రజల దాహం తీర్చేందుకు నేతలు ముందుకు వచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఏడో వార్డ్ నాయకుడు మురళి ఆధ్వర్యంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. స్థానిక లాల్ బజార్ దేవాలయం సమీపంలో,తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సమీపంలోమరో చలి వేంద్రం ను ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చుతాని మురళి స్పష్టం చేశారు. సమాజానికి సేవ చేయాలి అన్న ఆలోచన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ రాజకీయాల్లోకి రాకముందే సమాజానికి సేవ చేయడం మొదలు పెట్టారనిఈ సందర్బంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డిపార్ట్ మెంట్ కన్వీనర్ రేమండ్, వీరమణి, కంటోన్మెంట్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు భవాని, నరేష్, రాజేందర్ సింగ్, నాగులు,మధు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు

## కందుకూర్ మండల మాజీ అధ్యక్షులు ఇగ్గిడి సత్తయ్య కురుమ
## గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

**కందుకూరు, ఏప్రిల్ 03,(ప్రజా కలం)**
భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నాటి నిజాం నిరంకుష పాలనపై దొరల భూస్వాములు పట్వారి జగిందర్ల అరాచకాలపై విసునూరు గుండాలపై వీరంగమాడిన తూటాలకు బలైన నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కురుమల ముద్దుబిడ్డ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి కార్యక్రమం కందుకూరులో ఘనంగా పూలమాలలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూర్ మండల మాజీ అధ్యక్షులు ఇగ్గిడి సత్తయ్య కురుమ, దిబ్బడగూడ పెద్ద కురుమ బండ నరసింహ, ముచ్చర్ల మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, కందుకూరు గ్రామం కురుమ సంఘం అధ్యక్షులు ఐలయ్య గారు జగదీష్, కృష్ణ, మోటే జంగయ్య, కంచు అనిల్, బడక శ్రీను, మోటే రమేష్, పెద్దలు పెద్ద రామయ్య, అందం నరసింహ, విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# తుక్కుగూడలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు

## తుక్కుగూడ బీరప్ప కురుమ సంఘం సొసైటీ అధ్యక్షులు గొరిగే దేవేందర్

మహేశ్వరం, ఏప్రిల్ 03,(ప్రజా కలం)
మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో తెలంగాణ భగత్ సింగ్ తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి తుక్కుగూడ మున్సిపాలిటీ బీరప్ప కురుమ సంఘం సొసైటీ అధ్యక్షులు మరియు రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు గొరిగే దేవేందర్ కురుమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో ఉద్యమంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకాలతో పోరాడి అసువులు బాసిన మన తెలంగాణ భగత్ సింగ్ తన అమరత్వంతో యావత్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లో దిన శ్రీ దొడ్డి కొమరయ్య జోహార్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్ద కురుమ తెల్ల కొమరయ్య, సిల్వోజి, గొరిగేఅంజయ్య, గొరిగే శ్రీకాంత్,గొరిగే పవన్ కుమార్, కోడూరు సత్యనారాయణ, ఇమిడి బాబురావు, తెల్ల వెంకటేష్,శ్రీశైలం,కోడూరు భుక్షపతి, బండ ఆంజనేయులు ,ఇమిడి రోహిత్,ఇమిడి విజయకుమార్, లక్ష్మీ నరసింహ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ బహిష్కృత్ భారత్ కు నేటికి 98 ఏళ్ళు

## జర్నలిజంలో తిరుగులేని అంబేద్కర్ పాత్ర




భారత దేశంలో స్వతంత్ర ఉద్యమ కాలంలో అంబేద్కర్ పోరాటంపై పత్రికలు చేస్తున్న దాడులు చేస్తున్న కాలం. ఆలా అంబేద్కర్ కొత్త పత్రిక ఏర్పాటు కు సన్నద్ధం అయ్యారు. 1927 ఏప్రిల్ 3న బహిష్కృత భారత్ పక్ష పత్రిక ను మారాఠి భాషలో తీసుకు వచ్చారు. ఇలా ఈరోజు తో 98 ఏళ్ళు పూర్తి అయ్యాయి. అంతకు ముందే మొట్ట మొదటి సారి 1920 జనవరి 31 న మూక్ నాయక్ పత్రిక ను స్థాపించారు. నాలుగేళ్ల పాటు కొనసాగింది. ఆ తరువాత 1927 ఏప్రిల్ 3న మరాఠి భాషలో బహిష్కృత భారత్ పక్ష పత్రిక ను ఏర్పాటు చేసారు. ఈ పత్రిక కూడా రెండేళ్ల పాటు నడిచి అప్పుల కారణంగా ఆగిపోయింది. ప్రభాకర్ గాజబియే సంపాదకత్వంలో మొదలు అయిన ఈ పత్రిక చివరి సంచిక 1929 నవంబర్ 19 న విడుదల అయింది. ఆలా అంబేద్కర్ మార్గదర్శకత్వంలో 1928 జూన్ 29 న సమత పక్ష పత్రిక 1930 నవంబర్ 24న జనతా పక్ష పత్రిక లు నడిచాయి. చివరకు అంబేద్కర్ సారథ్యంలో 1956 ఫిబ్రవరి 4న ప్రబుద్ధ భారత్ పత్రిక ను మొదలు పెట్టారు. ఇదే చివరి పత్రిక అయింది. ఇలా అంబేద్కర్ జర్నలిస్టుగా 1920 నుంచి 1956 వరకు 36 సంవత్సరాలు పాటు నిరంతరాయంగా కొనసాగింది.




### బహిష్కృత భారత్ పాత్ర




అంబేద్కర్ 1927 లో చేసిన ఉద్యమాలు దేశంలోనే రెండు వైపుల చరిత్రకి ఎక్కాయి. ఒకటి బ్రిటిష్ పాలన, రెండోది బ్రాహ్మణ పాలన కు సవాల్ గా మారాయి. 1927 జనవరి 1న భీమా కోరేగావ్ లో మహర్ పోరాట వీరుల చరిత్ర వెలికి తియ్యడం, మహాడ్ చెరువు సత్యగ్రహంతో మహాడ్ చెరువు నీళ్లు తాగడం, మనుస్మృతిని దహనం చేయడం, అదే ఏటా బొంబాయి శాసన మండలికి ఎంపిక కావడం లాంటి కీలక పరిణామాలు జరిగాయి. వీటి ప్రభావంతో ద్విజుల నియంత్రణలో ఉన్న పత్రికల్లో అంబేద్కర్ పై, అయన ఉద్యమాలపై తప్పుడు ప్రచారం మొదలు పెట్టాయి. వీటికి విరుగుడుగా అంబేద్కర్ అంబేద్కర్ బహిష్కృత భారత్ పత్రికను ఏర్పాటు చేసి తన ఉద్యమాలు, బ్రిటిష్ పాలన, దేశంలో పరోక్షంగా బ్రాహ్మణ పాలన గురుంచి రచనలు చేశారు.

**బహిష్కృత భారత్ పాత్ర...**

అంబేద్కర్ 1927 లో చేసిన ఉద్యమాలు దేశంలోనే రెండు వైపుల చరిత్రకి ఎక్కాయి. ఒకటి బ్రిటిష్ పాలన, రెండోది బ్రాహ్మణ పాలన కు సవాల్ గా మారాయి. 1927 జనవరి 1న భీమా కోరేగావ్ లో మహర్ పోరాట వీరుల చరిత్ర వెలికి తియ్యడం, మహాడ్ చెరువు సత్యగ్రహంతో మహాడ్ చెరువు నీళ్లు తాగడం, మనుస్మృతిని దహనం చేయడం, అదే ఏటా బొంబాయి శాసన మండలికి ఎంపిక కావడం లాంటి కీలక పరిణామాలు జరిగాయి. వీటి ప్రభావంతో ద్విజుల నియంత్రణలో ఉన్న పత్రికల్లో అంబేద్కర్ పై, అయన ఉద్యమాలపై తప్పుడు ప్రచారం మొదలు పెట్టాయి. వీటికి విరుగుడుగా అంబేద్కర్ అంబేద్కర్ బహిష్కృత భారత్ పత్రికను ఏర్పాటు చేసి తన ఉద్యమాలు, బ్రిటిష్ పాలన, దేశంలో పరోక్షంగా బ్రాహ్మణ పాలన గురుంచి రచనలు చేశారు.



**ఎర్ల సంజీవ్ (వైఎస్ఆర్)**
**రాష్ట్ర కో - కన్వీనర్ IDJN.**
**జిల్లా అధ్యక్షులు TUWJ**

# ప్రతిపక్షాలది పొలిటికల్ డ్రామా

## అగర్బత్తి యాడ్ లా బిఆర్ఎస్ బీజేపీ రిలేషన్

- తెలంగాణలో రాము ఢిల్లీలో రేమో లా వీరి వ్యవహారం
- బీజేపీ అంటేనే విద్వేషం బిఆర్ఎస్ అంటే అసూయ అభివృద్ధిని అడ్డుకోవడమే వీళ్ళ పని
- ప్రజలారా ప్రతిపక్షాల వలలో పడకండి, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోకండి
- ఏఐసీసీ కో-ఆర్డినేటర్ విచార్ విభాగ్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బాలాపూర్, ఏప్రిల్ 02,(ప్రజా కలం)**
హెచ్ సి యు పాలక మండలిలో ఉన్నది కేంద్ర ప్రభుత్వం నియమించిన బిజెపి ఆర్ఎస్ఎస్ సభ్యులు కాదా..? అని ఏఐసీసీ కో-ఆర్డినేటర్ విచార్ విభాగ్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకమండలి అనుమతి లేకుండా హెచ్ సి యు భూములను ప్రభుత్వం సొంతం చేసుకోగలదా..? హెచ్సిసి భూములు అయితే కేంద్ర ప్రభుత్వం సుమోటగా వెంటనే చర్యలు తీసుకుంటుంది కదా..! కిషన్ రెడ్డి గారు ఒక కేంద్ర మంత్రిగా ఉండి మరొక కేంద్రమంత్రికి మెమొరాండం ఇవ్వడం ఏంటి మైహెూం కోసం కేసీఆర్ హయాంలో ఇదే "కంచె"ను చెరబట్టారు. 50 ఎకరాలకు ఎసరు పెట్టారు. మైహెూం విహంగ"కు కట్టబెట్టారు. ఫెవికల్ బ్రదర్స్ కేటీఆర్, కిషన్ రెడ్డికి ఆ నాడుపర్యావరణం కనిపించ లేదని జింకల ఆర్తనాదాలు వినిపించ లేదని ప్రశ్నించారు. నెమళ్ల ఆహాకారాలు చెవికెక్క లేదు అది హెచ్ ఎస్ సి యు భూమి అన్న సోయి లేదని సుప్రీంలో కేసు గెలిచి రేవంత్ రెడ్డి సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయని అన్నారు. ఈ ఫెవికల్ బ్రదర్స్ కు మైహెూం పై ఎందుకంత ప్రేమో తెలంగాణ జర ఆలోచన చెయ్యాలి లేని జింకను చంపినట్టు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటుంది బీఆర్ఎస్ నీచ రాజకీయాలు చేయడం.. నీతిమాలిన పనులు చేయడంలో దిట్ట బీఆర్ఎస్ బీఆర్ఎస్ ఒక చిల్లర పార్టీ వారివి చిల్లర రాజకీయాలు 2004 లోనే ఆ భూమిని నాటి ప్రభుత్వానికి అప్పగించిన హెచ్ సి యు పక్కన అనుకోని ఉన్న టీఎన్జీవో భూములు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు 15 ఎకరాలు కేటాయింపు టీఎన్జీవో భూముల్లో శ్రీనివాస్ గౌడ్ తో పాటు ప్రముఖులకు అక్రమ పద్ధతిలో స్థలాలు కేటాయింపు విచారణ పూర్తయింది కాబట్టి అక్రమాలు ఎక్కడ బయటపడతాయని బిఆర్ ఎస్ నేతల గగ్గోలు పెడుతున్నారు తప్ప ఏమీ లేదని అన్నారు. ప్రతిపక్షాల వలలో పడకండి, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోకండి అని అన్నారు.



# హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 03, (ప్రజా కలం)
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్లో అన్నపూర్ణ కాలనీలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలోమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమాన్ దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించడంతో పాటు, సమాజ సేవా కార్యక్రమాలకు కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. దేవాలయ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ చేశారు.

# సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

## హెచ్‌సీయు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు

## సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

హైదరాబాదు, ఏప్రిల్ 03,(ప్రజా కలం)
హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నది. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపింది. ఈ నేపథ్యంలో ఇట్టి భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ స్వాగతిస్తుంది. ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని ఆయన హెచ్చరించారు.



# పేదోడి ఫ్రిజ్ రంజన్‌లు వచ్చేశాయ్

## - ఎండపూట పెరుగుతున్న రంజన్ల వినియోగం

## - మట్టి పాత్రలైన రంజన్ల వినియోగానికి ఆసక్తి చూపుతున్న ప్రజలు





ఎల్లారెడ్డి ఏప్రిల్ 03 ప్రజా కలం ప్రతినిధి :

ప్రస్తుతం వేసవిపూట పేదోడి ఫ్రిజ్ రంజన్‌కు ఆదరణ పెరుగుతున్నది. ఫ్రిజ్‌లు, వాటర్ కూలర్లలోని నీటి కన్నా మట్టిపాత్రల్లోని నీరు ఆరోగ్యదాయకం కావడంతో వీటికి డిమాండ్ ఎక్కువ ఉంటున్నది. ఎండలతోపాటే కొనుగోళ్లు పెరుతుండగా, తయారీదారుల్లో సంతోషం కనిపిస్తున్నది. ఎండకాలం మొదలైందంటే చాలు ఏ ఇంటనైనా మట్టికుండనో, సురాయినో ఉండాల్సిందే. ఇది దశాబ్దం కిందటి మాట! కానీ, కాలక్రమేణా ఆధునీకరణ మోజుకు మట్టి పటువ ఆదరణ కోల్పోయింది. వీటి స్థానాన్ని ఫ్రిజ్‌లు, వాటర్ కూలర్లు ఆక్రమించాయి. మట్టి కుండలు, రంజన్లు, సురాయిలు కనుమరుగు కాగా, వీటి తయారీపై ఆధారపడ్డ వారు క్రమంగా ఇతర వృత్తులవైపు మళ్లాల్సి వచ్చింది. కానీ కరోనా తర్వాత పరిస్థితిలో మార్పు మొదలైంది. ప్రతి ఒక్కరిలో ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెరిగి, పూర్వ పద్ధతుల ఆచరణపై ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా పూర్వకాలం నాటి పద్ధతుల్లో ఆహార, ఆరోగ్య రహస్యాలు దాగి ఉండడంతో మనుషులు మళ్లీ అటువైపు మళ్లుతున్నారు. కాటన్ దుస్తుల వినియోగం, రాగి, ఇత్తడి పాత్రల వినియోగం మొదలు పెట్టారు. ఫ్రిజ్, వాటర్ కూలర్లలో నిలువ చేసిన నీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని గుర్తించి, మళ్లీ మట్టి పాత్రలవైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా, వేసవి ప్రవేశించినప్పటి నుంచి రంజన్లను జోరుగా విక్రయిస్తున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా తయారీదారులు రంజన్లను అమ్ముతున్నారు. ఐదు లీటర్ల నుంచి ఇరవై లీటర్ల సామర్థ్యం ఉన్న రంజన్లు అందుబాటులో ఉంచుతున్నారు. కాలానికి అనుగుణంగా రంజన్లకు నల్లాలను (కొలాయిలు) కూడా అమర్చుతున్నారు. వేసవి మొదలైనప్పటి నుంచి నిత్యం రంజన్ల విక్రయాలు చేస్తున్నారు. గతంలో కుండలు, చిన్న, పెద్ద సురాయిలను అమ్మినా.. ఇప్పుడు వాటికి ఆదరణ లేక తయారీ దాదాపుగా నిలిచిపోయిందని అమ్మకందారులు చెబుతున్నారు. కేవలం రంజన్లను మాత్రమే అమ్ముతున్నామని, రూ.100 నుంచి మొదలుకొని రూ.300 వరకు అందుబాటులో ఉన్నాయని అంటున్నారు. రంజన్లు, మట్టి కుండలతో పాటు, అన్నం వండుకునే పాత్రలను సైతం తాము అమ్ముతున్నా మంటున్నారు.



**ఫ్రిజ్ నీరు తాగితే ఆరోగ్య సమస్యలు**

ఫ్రిజ్‌లు, నీటి కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాల్లోని నీరు తాగితే గొంతు సంబంధ సమస్యలు వస్తున్నాయి. ఫ్రిజ్ నీళ్లు తాగితే దాహం తీరడం లేదు. అందుకే ఇప్పటికీ రంజన్‌లోని నీటినే తాగుతున్నాం. రంజన్ నీరు చల్లగా ఉండడంతో పాటు మట్టిలో ఉన్న రసాయన పదార్థాలు అందులోని సూక్ష్మక్రిములను సంహరిస్తాయి. ఫ్రిజ్‌లు ఇంట్లో వాడినా రంజన్ నీళ్లను తాగడమే ఉత్తమం.

– డాక్టర్ ఇ.రవీంద్ర మోహన్, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

**ఇప్పుడు సురాయిలు కనపడ్తలేవు...**



మా చిన్నప్పుడు సురాయిల్లో నీటిని నింపుకొని తాగేది. పెద్ద కుటుంబాలు ఉన్న ఇండ్లల్లో పెద్దపెద్ద కుండలు, కొంత ఆర్థిక పరిస్థితి బాగున్న వాళ్లు రంజన్లు వాడేది. సింహం మూతి ఆకారంలో సురాయిలు అందంగా కనిపించేవి. జానపద చిత్రాల్లో రాజులు సురాయిల్లో నీళ్లు పోసుకొని తాగినట్లుగా మేం సురాయిల్లో నీళ్లు పోసుకొని తాగి ఫీలయ్యే వాళ్లం. కాలం మారింది. ఫ్రిజ్‌లు, కూలర్లే కనిపిస్తున్నాయి. అయినా రంజన్లలో చల్లగైన నీటిని మించిన నీరు లేదు. మట్టివాసనతో కూడిన చల్లని నీటిని తాగితే కలిగే తృప్తే వేరు.

ఏవీఎం వెంకటేశం, రిటైర్డ్ ఎంఈఓ



## దొడ్డి కొమరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి

### మహేశ్వరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 03,(ప్రజా కలం)

అందరికీ ఆదర్శనీయుడు దొడ్డి కొమరయ్య అని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కురుమా సంఘం అధ్యక్షుడు పోల్కం బాలయ్య కురుమ ఆధ్వర్యంలో మహేశ్వరం దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. రెడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగంగా కొందరు చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాట యోధులు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పోల్కం బాలయ్య, రాష్ట్ర ఉప అధ్యక్షులు సదానందం కురుమ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దశరథ, పెంటల రాయప్ప, గుత్తి పాండు కురుమ, కండే వెంకటేష్ కురుమ, పోతర్ల అంబయ్య యాదవ్, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,పడాల భాస్కర్ కురుమ, గుత్తి సురేష్ కురుమ, మిద్దింటి యాదరిరి కురుమ, మిద్దింటి బాలరాజ్ కురుమ, కృష్ణయ్య, పోల్కం రవి కురుమ, కురుమ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ప్రారంభించిన మైనంపల్లి

మల్కాజిగిరి,ఏప్రిల్03,(ప్రజా కలం ప్రతినిధి)

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు ప్రజలకు మంచినీటిని అందించడం ఎంతో అభినందించేదగ్గ విషయం తెలిపారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైస్ ప్రేమ్ కుమార్,బి కే శ్రీనివాస్,రాందాస్ సంతోష్,డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్,రామ్ చందర్, నాగరాజు,ఎస్ ఆర్ ప్రసాద్,సిరిగిరి రాజు,చంద్రశేఖర్,ఫరీద్, మనోజ్,ఇస్తారి,కొమురయ్య, ఇందిరా ప్రియదర్శిని,ఆశా, కనక లక్ష్మి,సంపత్ గౌడ్, పార్థసారథి,నరేష్, తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం జెఏసి ఆధ్వర్యంలో

# ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం

**ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో కలెక్టర్ కు వినతి**

**- ఫ్యూచర్ సిటీలో మహేశ్వరాన్ని కలిపి వరకు పోరాటం**

**- నాయకులు అందరం చిత్తశుద్ధితో కలిసి పనిచేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దాం**

**- మహేశ్వరం జేఏసీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీపై సమీక్ష సమావేశం**

**- మహేశ్వరం జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి**



మహేశ్వరం, ఏప్రిల్ 03, (ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ బిల్డింగ్ లోని జెఏసి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేద్దాం అని మహేశ్వరం జేఏసీ చైర్మన్తు వత్తుల రఘుపతి అలాగే జేఏసీ నాయకులు అన్నారు. మహేశ్వరం మండల కేంద్రం లో మహేశ్వరం జేఏసీ ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని కొద్దిరోజుల నుండి జే ఎ సీ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం ఉదయం జే ఎ సి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నా రు. మహేశ్వరం మండలంను ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు అన్ని గ్రామాల నుండి ప్రజాప్రతి నిధులతో ఉద్యమాల ఉధృతం చేస్తూ ఈనెల 7 తేదీన సోమవారం నాడు కలెక్టర్ వినతి పత్రం అంద చేయడం జరుగుతుంది అలాగే స్థానికంగా అన్ని గ్రామ ప్రజలకు తెలిసే విధంగా ఉద్యమ కార్యాచరణ సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ అన్ని వేదికలను ద్వారా ప్రచారం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. మహేశ్వరాన్ని కలిపితేనే భవిష్యత్తు ఉంటుందని తమ పిల్లల భవిష్యత్తు కోసం కలిపే వరకు పోరాటం చేస్తామని జె ఏసి నాయకులు ముక్తకంఠంతో ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. స్థానిక ఇన్చార్జి కేఎల్ఆర్. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు అందరూ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మరోసారి ఉద్యమాన్ని ఉదృతం చేసన్తా మహేశ్వరం సత్తా ఏంటో చూపించాలని జేఏసీ నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి, జర్నలిస్టు యాదగిరి రెడ్డి . జర్నలిస్ట్ జగన్ రెడ్డి. కడారి జంగయ్య యాదవ్. చంద్రయ్య. అంద్య నాయక్. వర్కుల యాదగిరి గౌడ్. రాజు నాయక్. దత్తు నాయక్. సేవియా. ఉప్పుగడ్డ తండా రాజు నాయక్. కంది రమేష్. పాండు. నరసింహ,వి నరసింహ యాదవ్, జే ఎ సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

### మల్కాజిగిరి కురుమ సంఘ నాయకులు

మల్కాజిగిరి,ఏప్రిల్03,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని మల్కాజిగిరి నియోజకవర్గ కురుమ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్ లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని ఆ మహనీయుడినికి ఘనంగా నివాళులర్పించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి మిర్యాల రామచందర్,జంట నగరాల ఉపాధ్యక్షులు పేర్ల ఆంజనేయులు, పరంధాములు,దయాల రవి,కొమురయ్య జోగు శ్రీనివాసు,పరందాములు, కామెడీ రవి,నగేష్ వెంకటేష్,సత్యనారాయణ, మల్లేష్,పాండు, రామచందర్,బీరప్ప, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వం నిదా

### అల్మాస్గూడలోని రెండురేషన్ షాపులను సందర్శించిన బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి

**బాలాపూర్, ఏప్రిల్ 03,(ప్రజా కలం)**

సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వంనిదా అని బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం అల్మాస్గూడ గ్రామంలో రేషన్ షాపులను సందర్శించిన బిజెపి నాయకులు. కార్పొరేషన్ 2 బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అల్మాస్గూడలోని రెండురేషన్ షాపులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ఇస్తున్నటువంటి రేషన్ బియ్యంని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందిఅని. ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలజేయడం జరిగింది. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు అని ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆరు గ్యారెంటీలు అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూర




కర్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి , నరేందర్ చారి,శివరాం రెడ్డి, కుమారస్వామి, రాంబాబు గౌడ్ ,శేఖర్ గౌడ్, సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్, సంతోష్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహేశ్వరం నియోజకవర్గం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 03, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో అకాల వర్షాల వలన ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈదురు గాలులతో భారీ వర్షంతో మహేశ్వరం నియోజకవర్గంలో పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జల్పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీ, మీర్పేట, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ,మహేశ్వరం కందుకూరు మండలముల మరియు సరూర్నగర్ ఆర్కే పురం డివిజన్ సంబంధించిన లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, మండల అధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com